# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 10, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు


## జిల్లా కోర్టులో జాతీయ మెగా లోక్ అదాలత్



2లో...



2 లో..

## లక్ష్యానికి మించి వరి, పత్తి, మిర్చి

# సాగు

హుజురాబాద్ డివిజన్‌లో ఒక లక్ష 21వేల 964 ఎకరాలలో సాగు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, కమాలాపూర్, సైదాపూర్, ఇల్లందకుంట, వీణవంక, మండలాల పరిధిలో ఈ వానాకాలం సీజన్‌లో వర్షాలు సకాలంలో పడకపోయినప్పటికీ రైతులు వ్యవసాయ బావుల వద్ద, బోర్ల వద్ద మొదటగా వరినార్లు వేశారు. జూన్ మాసంలో అంతంత మాత్రంగా కురిసిన వర్షానికి రైతులు పొడి మట్టిలోనే పత్తి గింజలు నాటారు. జూలై మాసంలో వానాలు ఆశించిన మేర వర్షాలు కువరకపోవడంతో పత్తి పంట అప్పటికే నష్టపోయే ప్రమాదం ఏర్పడిందని హుజురాబాద్ వ్యవసాయ డివిజనల్ అధికారి డి సునీత తెలిపారు.





## బార్‌లలో కల్తీ మద్యం

ఎక్కువ రేటుకు మద్యం విక్రయాలు

షాపు వెనుక మార్గం నుండి ఉదయం 6 గంటలకు ప్రారంభం

రాత్రి 12 గంటల తరువాతనే బంద్

తనిఖీలు చేయని అధికారులు

2 లో..

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** మద్యం విక్రయాలు వైన్స్ లలో భారీగా జరుగుతున్నప్పటికీ, బార్ అండ్ రెస్టారెంట్లలో మాత్రం కల్తీ మద్యం తో పాటు, ఆహారపదార్థలలో కల్తీ, క్వాంటిటీ తక్కువగా ఇవ్వడంతో మద్యం ప్రియులు అగ్రహాం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకునిరేత్తినట్లు వ్యవహరించడంతో బార్ మరియు రెస్టారెంట్ల యజమాన్యం వారు మద్యం ప్రియుల నుండి అందిన కాడికి దండుకుంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## శాంతియుతంగా పండుగలు నిర్వహించుకోవాలి



2లో...

మతసామరస్యానికి ప్రతీక కరీంనగర్

గణేష్ మండపాలకు విద్యుత్ సరఫరా అందిస్తా

శాంతికి విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా కఠినంగా చర్యలు

రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో ఈనెల 27, 28 తేదీల్లో జరుగు గణేష్ నవరాత్రులు, మిలాదున్ నబి పండుగలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణేషన నవరాత్రి, మిలాదున్ నబి పండుగలు ఏర్పాట్లపై నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో మంత్రి గంగుల ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధే

# సిఎం కేసీఆర్ లక్ష్యం



9 లో..

మహిళలు ఆర్థికంగా ఎదుగుతూనే కుటుంబాభివృద్ధి

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధే సిఎం కేసీఆర్ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.

# లక్ష్యానికి మించి వరి, పత్తి, మిర్చి సాగు

మొదటి పేజీ తురువాయి..

– హుజురాబాద్ డివిజన్‌లో ఒక లక్ష 21వేల 964ఎకరాలలో సాగు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, కమాలాపూర్, సైదాపూర్, ఇల్లందకుంట, వీణవంక, మండలాల పరిధిలో ఈ వానాకాలం సీజన్‌లో వర్షాలు సకాలంలో పడకపోయినప్పటికి రైతులు వ్యవసాయ బావుల వద్ద, బోర్ల వద్ద మొదటగా వరినార్లు వేసారు. జూన్ మాసంలో అంతంత మాత్రంగా కురిసిన వర్షానికి రైతులు పొడి మట్టిలోనే పత్తి గింజలు నాటారు. జూలై మాసంలో వానాలు ఆశించిన మేర కురియకపోవడంతో పత్తి పంట అప్పటికే నష్టపోయే ప్రమాదం ఏర్పడిందని హుజురాబాద్ వ్యవసాయ డివిజనల్ అధికారి డి సునీత తెలిపారు. ఆగష్టు మొదటి వారం నుండి వర్షాలు సమృద్ధిగా కురియడంతో రైతులు వరినాట్లు చెరువులకింద, కుంటల కింద ముమ్మరం చేసారు. ఇప్పటికి ఆరు మండలాల పరిధిలో వరి, పత్తి, మక్కజొన్నతో పాటు ఈ సారి జమ్మికుంట, కమాలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాల పరిధిలో మిర్చి పంట విస్తీర్ణం పెరిగింది. కమాలాపూర్ మండలంలో 26,285 ఎకరాలలో రైతులు పలు రకాల పంటలు సాగు చేసారు. ఇల్లందకుంట మండలంలో 11,132 ఎకరాలలో విస్తీర్ణం సాగు కాగా, హుజురాబాద్ మండలంలో 22,127 విస్తీర్ణం కాగా, జమ్మికుంట మండలంలో 21,500 ఎకరాలలో పంట సాగు చేసారు. సైదాపూర్ మండలంలో 17,894 ఎకరాల విస్తీర్ణంలో పంటలు సాగు చేయగా, వీణవంక మండలంలో 23,026 ఎకరాలలో పంటలు సాగు చేసారు. రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఇచ్చిన ఆధేశాల ప్రకారంగా, హుజురాబాద్ డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయ శాఖ అధికారులు, విస్తీర్ణ అధికారులు గ్రామాలలో జరిపిన క్రాఫ్ బుకింగ్ సర్వే ప్రకారంగా ఈ సీజన్‌లో వరి, పత్తి, మక్కజొన్నతో పాటు, మూడు మండలాల పరిధిలో సుమారు 1200 ఎకరాలలో మిర్చి సాగు చేసినట్లు వ్యవసాయ అధికారుల సర్వేలో బయట పడింది. సైదాపూర్ మండలంలో కంది పంటతో పాటు ఇతర తృణ ధాన్యాల పంటలను ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసినట్లు సర్వేలో బయట పడింది. గతంతో పొలిస్తే డివిజన్ పరిధిలో ఈసారి వరి పంట







ఆలస్యం అయినప్పటికి 200-300 ఎకరాలలో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయగా, మరికొన్ని గ్రామాలలో వరినాట్లు ఆలస్యం కావడం వల్ల కొన్ని వందల ఎకరాల విస్తీర్ణంలో నాట్లు వేయకుండా బీడు భూములుగా ఉంచారు. పత్తి గత సంవత్సరం కంటే హుజురాబాద్ డివిజన్ పరిధిలో సుమారు నాలుగు వేల ఎకరాలలో గతంలో కంటే ఎక్కువ విస్తీర్ణం సాగు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. జమ్మికుంట మండలంలోని నగురం, నాగారం, విలాసాగర్, పాపక్కపల్లి గ్రామాలతో పాటు ఇల్లందకుంట మండంలోని మల్యాల, సిరిసేడు, అటు వీణవంక మండలంలోని రైతులు ఈ సారి రైతులు మిర్చి పంట గతంలో కంటే ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసినట్లు అధికారులు తెలిపారు. వ్యవసాయ సహాయ సంచాలకులు సునీత.. హుజురాబాద్ డివిజన్ పరిధిలోని మండలాలలో రైతులు వరి, పత్తి, మక్కజొన్న, పంటలతో పాటు ఈ వానాకాలం సీజన్‌లో మిర్చి, కందితో పాటు ఆరుతడి పంటలను సాగు చేసారని, పాత డివిజన్ పరిధిలో లక్ష 21వేల 964 ఎకరాల విస్తీర్ణంలో వివిధ రకాల పంటలు సాగు చేసినట్లు ఎడిఎ సునీత ప్రభాతవార్తకు తెలిపారు. గత వారం రోజులుగా వాతవారణంలో చేసుకున్న మార్పుల వల్ల, విస్తార ంగా కురుస్తున్న వానాల వల్ల పంటలకు ఛీడ పీడలు సొకే ప్రమాదం పొంచి ఉందని రైతు సొదరులు రోజు విడిచి పంటలను కాండం నుండి చివరన ఉన్న చిగురు వరకు నిశితంగా పరిశీలించాలని ఎలాంటి ఛీడ పీడలు సొకిన ఎరుపు, తెలుపు, పచ్చ మరకలు ఏర్పడిన ఆకుల మాడినట్టు ఉన్న సంబంధిత మండలాలలోని వ్యవసాయ శాఖ అధికారులు, విస్తీర్ణ అదికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి సూచనలు, సలహాల మేరకు నివారణ చర్యలు చేపట్టాలని హుజురాబాద్ ఎడిఎ సునీత రైతులకు విజ్ఞప్తి చేసారు. గతంలో కంటే పత్తి పంటలో ఈ సారి దిగుబడులు తగ్గే అవకాశాలు ఉన్నాయని, పత్తి పంటపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

# బార్‌లలో కల్తీ మద్యం

మొదటి పేజీ తురువాయి..

జగిత్యాల జిల్లాలో జగిత్యాల జిల్లా కేంద్రం తో పాటు, మెట్‌పల్లి, కోరుట్ల అలాగే ధర్మపురి, రాయికల్‌లతో పాటు పలు మండల కేంద్రాలలోనే కాక అనేక ప్రాంతాలలో బార్ అండ్ రెస్టారెంట్లు ఏర్పాటు చేయగా కొన్ని అనుమతులు ఉన్న కొన్ని అనుమతులు లేకుండానే నిర్వాహిస్తు ఉన్నారు. బార్‌లు అండ్ రెస్టారెంట్లు ప్రభుత్వ నిబందనల ప్రకారం ఉదయం 11 గంటలకు తెరిచి, రాత్రి 11 గంటలకు బంద్ చేయాల్సి ఉంటది. కాని కొన్ని ప్రాంతాలలో వెనుక వైపునుండి ఉదయం 5 గంటల నుండి 6 గంటల మద్య తెరిచి రాత్రి 12 గంటల తరువాత గాని మూసి వేయరు. సంభందిత అధికారులు ఏమాత్రం తనికీలు చేయక పోవడం అమ్యామ్యాలు అందడంతోనే విచ్చల విడిగా బార్ అండ్ రెస్టారెంట్లు నడిపిస్తున్నారని పలువురు ఘటుగా విమర్శిస్తున్నారు. బార్ అండ్ రెస్టారెంటులలో పుడ్ పైన గాని మద్యం పైన గాని ఎలాంటి ధరల పట్టికలు ఉండవు. అంతే కాకుండా వాటితో పాటు మద్యం ప్రీయులకు మద్యం క్వాటర్ మద్యం 190 రూపాయాలు ఉంటే 215 రూపాలకు, బీర్‌లు 20 నుండి 40 రూపాయల వరకు ఇతర మద్యం 50 నుండి 100 వరకు ఎక్కువ రెటుకు అమ్మతున్నాట్లు పలువురు పేర్కొంటున్నారు. అంతేకాకుండా మద్యం కావాలంటే టేబుల్ దగ్గరకు వచ్చి పోయకుండా మద్యం కౌంటర్ వద్దనే పోసి తీసుకువచ్చి మద్యం ప్రీయులకు టెబుల్ వద్ద ఇస్తున్నారు. ఎక్కువ రేటు బ్రాండ్ మద్యం అయితే తక్కువ రేటుది కౌంటర్ వద్దనే పోసుకొని వచ్చి ఇస్తున్నారని పలువురు మద్యం ప్రియులు పేర్కొంటున్నారు. అన్ని బార్‌లలో పుల్ బాటల్ విప్పి పోయడం ఏమద్యం పోస్తున్నారో రాత్రి సమయంలో తెలియక పోవడం మద్యం ప్రియులు మద్యం సేవించి మత్తులో ఉండడంతో ఎక్కువ బ్రాండ్ మద్యం తెమ్మని చెపితే తక్కువ బ్రాండ్ కలిగిన మద్యం తెచ్చి ఇస్తున్నారని దీంతో మద్యం ప్రీయులు మోసపోతున్నామని వాపోతున్నారు. ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తు మద్యం ప్రియుల జేబులు చిల్లు చేస్తు డబ్బులు దండు కుంటున్నారని పలువురు పేర్కొంటున్నారు. అలాగే క్వాంటిటి కూడా తక్కువగానే ఇస్తున్నారని 90 ఎంఎల్ మద్యం కావాలంటే పాత వస్తువులను ఉపయోగించడంతో వాటిపై ఏలాంటి నెంబర్లు ఉండడం లేవని, తక్కువ మద్యం వచ్చిందని కొందరు ప్రశ్నిస్తుండగా కొన్ని ప్రాంతాలలో ఘర్షణలు జరిగిన సంఘటనలు అనేకంగా ఉన్నాయి. అంతే కాకుండా బార్ అండ్ రెస్టారెంట్లలో అహారా పదార్థాలలో కల్తీ ఉండడం, మాంసం రోజుల తరబడి ప్రీజ్‌లలో ఉంచి అహారా పదార్థలను తయారు చేసి ఇవ్వడం మద్యం సేవించిన వారు గుర్తు పట్టక వాటిని తినగా, మద్యం సేవించని వారు ఉంటే అహారా పదార్థలను ఏర్పాటు చేసి దుర్వాసన వస్తుందని ఎప్పుడు తయారు చేశారని ఘర్షణలు జరుగుతున్నాయని పలువురు పెర్కొంటున్నారు. అహర పదార్థలు ఎక్కువ రేటుకు విక్రయాలు చేస్తున్నట్లు వాటిపై ఎలాంటి నియంత్రణ లేదని, రేటు బోర్డులు ఏర్పాటు చేయక పోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. బిల్లు ఎక్కువ వేయడంతో పాటు జిఎస్‌టి కలుపుకోని వేసి బిల్లు ముక్కుపిండి వసులు చేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. బిల్లుల విషయమై ఘర్షణ ఎమైన అయితే వెంటనే పోలీసులకు పోన్ చేయడం బెదిరించడం జరుగుతుందని మద్యం ప్రియులు అవేదన వక్తం చేస్తున్నారు. అంతే కాకుండా కొన్ని బార్ అండ్ రెస్టారెంట్లలో శుభ్రత పాటించక పోవడం, మౌళిక వసతులు సక్రమంగా ఉండక పోవడం, దుర్వసనలు వస్తున్నాయని నిర్వహకులకు తెలిపిన ఎలాంటి పలితం ఉండడం లేదని వాపోతున్నారు. అంతే కాకుండా కొందరు బార్ అండ్ రెస్టారెంట్లు అనుమతులు తీసుకోని ప్రభుత్వనికి డబ్బులు కట్టి నిర్వహిస్తుండగా అనేక ప్రాంతాలలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే బార్‌లు నిర్వహిస్తున్నారు. వీరు సమయ పాలన పాటించక పోవడం అతిగా మద్యం సేవించిన వారు రాత్రిలలో ప్రయాణించడం ప్రమాదాలు కావడంతో మృతి చెందడం జరుగుతుంది. వీటిపై సంబందిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం అతిగా మద్యం సేవించిన వారు ప్రమాదాలు, ఘర్షనలు, హత్యలు, అత్యాచారాలు చేయడం జరుగుతున్నాయని పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పకైన సంబందిత అధికారులు బార్ అండ్ రెస్టారెంటులలో సమయాపాలన పాటించడం, మద్యం కల్తీ కాకుండా చూడడం, ఎక్కువ రేటుకు అమ్మకుండా చూడడం, మద్యం, అహర పదర్థాలు క్వాంటిటి తక్కువ రాకుండా చూడడం, అహారా పదార్థలు కల్తీ, మద్యం ఎక్కువ రేటుకు అమ్మకుండా, మద్యం, అహర పదార్థల సంభందించి దరప పట్టి ఏర్పాటు చేయడంతో పాటు తనికీలు చేసి నిబందనలకు విరుద్దంగా నిర్వహిస్తున్న బార్ అండ్ రెస్టారెంట్లపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## శాంతియుతంగా

# పండుగలు నిర్వహించుకోవాలి

మొదటి పేజీ తురువాయి..





ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సెప్టెంబర్ 27న వినాయక చవితి నిమజ్జనం రాత్రి ప్రారంభమై 28 ఉదయం 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, అదే విధంగా 28న జరుగనున్న మిలాదున్ నబి పండుగలను కులమతాలకు అతీతంగా గోప్పగా జరుపుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఏ నగరంలో శాంతియుత వాతావరణం, అభివృద్ధి జరుగుతుందో అక్కడ గోప్పనగరం అవిష్కృతం అవుతుందని, అలాంటి గొప్పనగరాన్ని మన భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. తెలంగాణ ఆవిర్భావానికి పూర్వం అభివృద్ధి లేక వలసలు, వృత్తిని వదిలి కూలీ పనులకు వెళ్లే వారి సంఖ్య ఉండేదని అన్నారు. తెలంగాణను సాధించుకున్న దశాబ్దిలోనే అమెరికా వంటి దేశాలలో మాత్రమే ఉండే గుగూల్, అమెజాన్ వంటి అంతర్జాతీయ సంస్థలు తెలంగాణకు వస్తున్నాయన్నారు. ఒకప్పుడు కరీంనగర్ కల్లోలిత ప్రాంతంగా ఉండేదని, పనిషెమంట్ క్రింద కరీంనగర్ జిల్లాకు ఉద్యోగులను పంపేవారని అన్నారు. కాని ఇప్పుడు జిల్లాలో చేపడుతున్న అద్భుతమైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థతో కరీంనగర్‌ను ప్రపంచస్థాయి పర్యాటకులను ఆకట్టుకునే గోప్ప పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేలా చేపట్టిన కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, మానేరు రివర్ ప్రంట్‌తో జిల్లా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగిపోయాయని, ఇలాంటి అభివృద్ధి నిరంతరం కొనసాగండతో పాటు ఎలాంటి అసాంఘీక కార్యక్రమాలు జరగకుండా నిరోధించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి అన్నారు. మత సమరసియానికి కరీంనగర్ ప్రతీక్ అని, తన మతాన్ని గౌరవిస్తూ, ఎదుటి వారి మతాన్ని గౌరవించుకునే గోప్ప సంస్కృతి తెలంగాణలో నెలకొందని, జిల్లాలో నిర్వహించుకోనున్న గణేష్ నవరాత్రుల శోభయాత్ర, మిలాదున్ నబి కార్యక్రమాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని, మనమందరం మనల్ని మనం గౌరవించుకుంటు, రెండు పండుగలను సోదర భావంతో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, సిపి సుబ్బారాయుడు, నగర మేయర్ వై.సునీల్‌రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రుద్రరాజు, అడిషనల్ డిసిపలు సి.రాజు(పరిపాలన), ఎ.లక్ష్మీనారాయణ (శాంతి భద్రతలు), ఆర్డిఓ కె.మహేశ్వర్, పీస్ కమిటీ సభ్యులు, మున్సిపల్ కమీషనర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో జాతీయ మెగా లోక్ అదాలత్

మొదటి పేజీ తురువాయి..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** శనివారం జిల్లా కోర్టులో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించింది. 9,415 కేసులకు పైగా పరిష్కారం లభించినట్లు కార్యక్రమంలో పాల్గొన్న జడ్జి హేమంత్ కుమార్ తెలిపారు. ఇందులో క్రిమినల్, సివిల్, డ్రంక్ అండ్ డ్రైవ్, పిటి కేసులు, యాక్సిడెంట్ తదితర కేసులను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కరించడం ఇదే మొదటిసారిగా న్యాయవాదులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా జడ్జి హేమంత్ కుమార్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు తమ కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించుకొని స్నేహపూర్వక వాతావరణంలో జీవనం సాగించాలని, వివాదాలు పెంచుకొని సమయం వృథా చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో సబ్ జడ్జీ అర్జున్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు లక్కిడి భాస్కర్ రెడ్డి, శంకర్, లోక్ అదాలత్ మెంబర్స్ హనుమాన్ సింగ్, శ్రీనివాస్, రమేష్ గౌడ్, వాసు తదితర న్యాయవాదులతోపాటు కక్షిదారులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో కాళోజి ఆశయ సాధనకు కృషి

**- తెలుగు భాష తల్లి పాల వంటిది**

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో కాళోజి ఆశయ సాధనకు కృషి చేయాలని తెలుగు భాష తల్లి పాల వంటిది అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ ఎల్ఎల్ గార్డెన్స్ లో తెలుగు భాషా అభ్యసనాభివృద్ధి సమితి జగిత్యాల వారి ఆధ్వర్యంలో ప్రజా కవి,పద్మ విభూషణ్ కాళోజి జయంతి సందర్బంగా శనివారం తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని లాంగ్వేజ్ లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ఫోరం ఫర్ తెలుగు (లిఫ్ట్) బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్,జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంత. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ భాష అణచివేతకు గురైందని ఎమ్మెల్యే అన్నారు.భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత కృషితో తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలు కాపాడే ప్రయత్నం జరుగుతోందని అన్నారు.తెలుగు భాష రక్షణకు ఫోరం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉన్నా,తెలంగాణ రాష్ట్రంలో తెలుగు భాషను రక్షించాలని, ప్రయత్నం వచ్చింది అంటే కొంత బాధకరం అని అన్నారు.ప్రతి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పిల్లలకు తెలుగు భాషా ప్రాధాన్యం తెలుగు సంస్కృతిని తెలియజే యాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో విద్య బోధన ఉన్నా తెలుగులో సైతం పాఠ్య పుస్తకాల ముద్రణ జరిపారు అని కెసిఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.హైదరాబాద్‌లో కాళోజి జయంతి



ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కవులను సన్మానించడం జరిగిందని అన్నారు.రాష్ట్రంలో కాళోజి నారాయణరావు పేరుపైన హెల్త్ యూనివర్సిటీ సైతం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.తెలంగాణ మహానుభావులను ఈ కార్యక్రమంలో తెలుగు బాష అభ్యసనాభివృద్ధి సమితి సభ్యులు,కౌన్సిలర్ రాజ్‌కుమార్,చందా పృథ్వీ,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళలే టార్గెట్‌గా దొంగతనాలు

**-మామిడిపల్లి దొంగతనాన్ని చేధించిన పోలీసులు**

**-రెక్కి నిర్వహించి దొంగతనాలు**

**-దొంగలకు సహకరించిన నేరమే**

**-ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**-పుస్తెలతాడు, సెల్‌ఫోన్‌లు,బైక్ స్వాధీనం**

**-వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ**

కోనరావుపేట,ప్రభాతవార్త



ఒంటరిగా తిరుగుతున్న మహిళలనే టార్గెట్‌గా చేసుకోని దొంగతనాలకు పాల్పడిన ముఠాను ఎట్టకేలకు పోలీస్‌లు పట్టుకోని కటకటాల వెనక్కి నెట్టారు. వృద్ధురాలు మెడలోంచి పుస్తెల తాడును ఎత్తుకెళ్లి పోలీస్‌లకు సవాలు విసిరిన దొంగలను పట్టుకోని ప్రజల్లో ధైర్యం నింపారు. పదిహేన్ రోజుల క్రితం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో జరిగిన దొంగతనం సంఘటనలో ఇద్దరి దొంగలను అరెస్ట్ చేసి, విలేకర్ల సమావేశంలో వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ ప్రవేశపెట్టి, వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడిపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు పొలం పనులకు వెళ్లుతుండగా వేములవాడ మండలం చంద్రగిరి హామ్లెట్ తెట్టెకుంట గ్రామానికి చెందిన పల్లెపు రాజు, పల్లెపు పర్శరాములు అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనం పై వచ్చిన మెడలో ఉన్న తులంన్నర పుస్తెలతాడును ఎత్తుకెళ్లారని అన్నారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ నేతృత్వంలో ఎస్సై అంజనేయులు సిబ్బంది కలిసి సీసీ కెమెరాల ఆధారంగా పదిహేను రోజులుగా దొంగలను పట్టుకునే పనిలో పడ్డారు. మామిడిపల్లి గ్రామం నుంచి మల్లారం,వేములవాడ, అగ్రహారం వరకు సీసీ కెమెరాల ఆధారంగా వెళ్లినప్పటికి దొంగలను పట్టుకేనేందు ఆధారాలు లభించలేదన్నారు. అయినప్పటికి విచారణ ముందుకు సాగడంతో జల్సాలకు అలవాటు పడ్డ వీరిద్దరు చిన్న,చిన్న దొంగతనాలు చేసినప్పటికి, ఇదే మొదటి దొంగతనం కోసం కొద్ది బైక్ తిరుగూ ఒంటరి మహిళలే టార్గెట్ చేసుకున్నారు. మామిడిపల్లి గ్రామంలో దేవాలయం సమీపంలో వృద్ధురాలు ఒంటరిగా వెళ్లగా, మెడలోని పుస్తెలను ఎత్తుకెళ్లారు. పుస్తెలతాడును రాజు భార్య సరోజకు ఇవ్వడంతో తన ఇంట్లో కిరాయికి ఉన్న వ్యక్తికి అమ్మి సొమ్ము చేసుకుంటారని అన్నారు. వీరిద్దరితో పాటు దొంతనం చేసిన బంగారం విక్రయించేందుకు సహకరించి రాజు భార్య పై కేసు నమోదు చేశామన్నారు. స్వాధీనం చేసుకున్న బంగారంను కోర్టు ద్వారా బాధితురాలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, ప్రజా ప్రతినిధులు ప్రధాన కూడలీల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని డీఎస్పీ కోరారు. కొద్ది రోజుల్లోనే దొంగతనం చేధించిన చందుర్తి సీఐ కిరణ్‌కుమార్‌ను, ఎస్సై అంజనేయులు, కానిస్టేబుళ్లు నరేష్‌కుమార్, విశాల్‌రాజు, సతీష్‌లను ప్రత్యేక అభినందించడంతో పాటు నగదు ప్రోత్సహన్ని అందజేశారు. ఈ సమావేశంలో సీఐ కిరణ్‌కుమార్, ఎస్సై అంజనేయులు, ఏఎస్సై, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## రెండో విడత గొర్రెలు పంపిణీ చేసిన జీవీఆర్

మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 09 :



మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన గొర్రెల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుడా చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవీఆర్ మాట్లాడుతూ గ్రామంలో గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా 12యూనిట్లను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ సర్పంచ్ రొడ్డ పృధ్వీరాజ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొట్టె నరేష్, మాజీ సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, యాదవ సంఘం అధ్యక్షులు కొమ్ము మోహన్, ఉపాధ్యక్షులు మెండ మహేష్, కార్యవర్గ సభ్యులు పొలగాని మల్లయ్య, రేషవేణి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం హనుమాజీ పేట్ గ్రామానికి చెందిన బగ్గని రాజవ్వ,ఇత్తినేని రాజవ్వ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,బిజెపి నాయకులు పెద్దమ్మ రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,సర్పంచ్ బొడ్డు దామోదర్,ఎంపిటిసి సౌజన్య, తిరుపతి,ఉపసర్పంచ్ రాజనర్సయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు నరేష్, నాయకులు చంద్రయ్య,రాజేశ్వరి,మహేష్,తదితరులు ఉన్నారు. అనంతరం జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన కొమ్ముల లక్ష్మరెడ్డి ప్రమాదవశాత్తు గాయపడగా వారిని పరామర్శించి గ్రామానికి చెందిన అదరవేని బుచ్చి రాజవ్వ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.వెంట గ్రామ,మండల,నాయకులు తదితరులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## పోలీసుల పేరున డబ్బు వసూళ్లకు పాల్పడిన వ్యక్తి పై కేసు నమోదు

**-పట్టణ సిఐ ఉపేందర్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పోలీసు పేరుతో డబ్బులతో వసుళ్లకు పాల్పడితే వారిపైన కఠిన చర్యలు తీసకుంటామని పట్టణ సిఐ ఉపేందర్ అన్నారు.పోలీసు పేరు చెప్పి డబ్బులు వసులు చేసిన వ్యక్తిని శనివారం అరెస్టు చేసినట్లు సిఐ ఉపేందర్ తెలిపారు.వివరాలను పట్టణ సిఐ వెల్లడించారు.రెడ్డి వాడకు చెందిన గుడెల్లి సంతోష్ కొడుకు ప్రజ్ఞెష్ బండి కోనుగోలు చేయడానికి అన్‌లైన్‌లో ఓఎల్ఎక్స్‌లో మోటార్ సైకిల్ గురించి వెతుకుతుండా యమహా అర్ఎక్స్ 100ను 20వేల రుపాయాలు అమ్మకానికి కనబడగా దాని గురించి అకాష్ వ్యక్తి అనే వ్యక్తి అడుగగా మీకు బైకు నడపరాదు అని వెళ్లి తిరిగి వచ్చి బైకు తీసుకొని వస్తుండగా పోలీసు వారు పట్టుకున్నారని తెలిపిన్నాడు.తరువాత కోన్ని రోజులకు అకాష్ ప్రజ్ఞెష్ వద్ద అవసరము ఉన్నది అని కేమారా తీసుకొని వెళ్లినాడు తరువాత జూన్ నెలలో ఫిర్యాది వచ్చి కోడుకు బండి విషయంలో కేసు పెట్టానాని చెప్పి పోలీసు వారు డబ్బులు అడుగుచున్నారని భయబ్రాంతులకు గురి చేసి 13వేల తీసుకొని వెళ్లి కేసు నుండి పోలీసు కేసు తీసివేయడానికి 40వేల రుపాయలు ఇస్తే కేమర ఇస్తా అని బెదిరిస్తున్నాడని ప్రజ్ఞెష్ టౌన్ స్టేషన్లులో ఫిర్యాదు చేయాగా అకాష్ పైన కేసు నమోదు చేయనైనదాని సిరిసిల్ల టౌన్ సిఐ తెలిపారు.ఈ లాంటి చర్యలు తీసుకోబడుతాయని అన్నారు.

## ప్రాణం తీసిన ప్రేమ వ్యవహారం

**-మర్రిగడ్డలో పోస్ట్ మాస్టర్ ఆత్మహత్య**

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో తపాలా కార్యాలయం బిపిఎంగా పని చేస్తున్న ఓ యువతీ ఆత్మహత్య చేసుకున్న ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో శనివారం ఉదయం చోటు చేసుకుంది. ఎస్ఐ సిరిసిల్ల అశోక్, స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలం గూడెం గ్రామానికి చెందిన నూనె ధనుజ (23) మర్రిగడ్డ గ్రామంలో గత మూడు నెలలుగా పోస్ట్‌మెన్‌గా పని చేస్తోంది. ఈ క్రమంలో గత పది రోజుల కిందట తన సొంత గ్రామానికి వెళ్లి రెండు రోజుల క్రిందట మర్రిగడ్డకు వచ్చింది. తన అద్దెకు ఉంటున్న ఇంట్లో చున్నితో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ధనుజ సమీప బంధువు రాకేష్ ప్రేమించినట్లు తెలిసింది. దీంతో ఆదివారం రాత్రి దనుజకు ఫోన్ చేసి మాట్లాడినట్లు ఫోన్ ద్వారా గుర్తించారు. ప్రేమ వ్యవహారంతోనే ధనుజ ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికుల ద్వారా తెలిసింది. గత పది రోజుల కిందట ధనుజ ఉద్యోగానికి రాజీనామా చేసినట్లుగా తెలిసింది. ధనుజ రాజీనామాను అధికారులు ఆమోదించకపోవడంతో మర్రిగడ్డ గ్రామంలో పది రోజుల పాటు పేరుకుపోయిన ఉత్తరాలను పంపిణీ చేయాలని ఆదేశించగా, మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేశారు. సామానులు సర్దుకుని వెళ్లే క్రమంలో ఆత్మహత్యకు పాల్పడటం అనుమానాలకు తావు ఇచ్చింది. సంఘటన స్థలాన్ని చందుర్తి ఎస్ఐ అశోక్ సందర్శించి, మృతదేహాన్ని పోస్టు మార్టంకు తరలించి, ధనుజ ఆత్మహత్యకు కారణమైన ఆమె బంధువు రాకేష్‌పై అనుమానస్పద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామ సర్పంచ్ నేతికుంట జలపతి, జడ్పిటిసి నాగం కుమార్, ఉప సర్పంచ్ వెంకట రెడ్డి తదితరులు సంఘటన స్థలాన్ని సందర్శించారు.

## కేంబ్రిడ్జ్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు

మానకొండూర్,ప్రభాతవార్త, సెప్టెంబర్ 09 :



మానకొండూరు మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ స్కూల్‌ల్లో శని వారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ దుంపేటి అంజలి, ప్రిన్సిపాల్ దుంపేటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు శైలజ, సరిత, గీత, సువర్ణ, చందన, రోజా, మౌనిక, సుధా, నర్మద, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధికి రూ.లక్ష విరాళం

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని తాండ్రియాల గ్రామానికి చెందిన మంత్రి కేటీఆర్ దత్త పుత్రిక రుద్ర రచన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి అనాధ పిల్లల కోసం, కేటీఆర్ తనను చదువించిన కృతజ్ఞతతో రూ. లక్షను సీయం సహాయ నిధికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనాధ పిల్లల కోసం తన నాలుగు నెలల జీత రూ. లక్షను విరాళంగా అందించడం ఆనందంగా ఉందన్నారు. మంత్రి కేటీఆర్ పేరును, వారి ఆకాంక్షను నెరవేరుస్తూ ముందుకు సాగాలని కోరుతూ రచనను రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండారవు సౌజన్యగంగాధర్, నాయకులు నాగేశ్వర్‌రావు, కిరణ్‌రావు, చీటి విద్యాసాగర్‌రావు, గంగారెడ్డి, ఆంజనేయులు, రఫీ, రాజరెడ్డి, మహ్మద్, భూమగంగారాం, గంగాధర్, మల్లేష్, సతీష్, రాజేష్, మహేందర్, జనార్ధన్ మహేష్, ప్రశాంత్, జానీ, సాగర్, రహీం తదితరులు పాల్గొన్నారు.

### సహాయ నిధి చెక్కుల అందజేత...

మండలంలోని పోసానిపేట్ గ్రామానికి చెందిన క్యాతం రవికి రూ. 20వేలు, మొగుళ్ల గంగమల్లుకు రూ. 34వేల 5వందల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో మంజూరయ్యాయి. ఇట్టి చెక్కును రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి శనివారం అందజేశారు.

## త్వరలోనే ఐటీ కంపెనీ ప్రారంభం

### కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలో త్వరలోనే ఐటి కంపెనీ ప్రారంభం కాబోతుందని, ఈ కంపెనీ ద్వారా నియోజకవర్గంలో సుమారు వంద మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతాయని బీఆర్ఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని ఐటి హబ్‌లో ఐటి ఉద్యోగులతో సంజయ్‌కుమార్ పరిచయ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు సహకారంతో కోరుట్ల పట్టణంలో ఐటి కంపెనీ ఏర్పాటు చేశామమన్నారు. నియోజకవర్గానికి చెందిన పలువురు విద్యార్థులకు ఇప్పటికే ఇంటర్వ్యూలు నిర్వహించగా వంద మంది సెలక్ట్ అయ్యారని, వారికి కోరుట్లలోనే ఉద్యోగం కల్పిస్తామన్నారు. రానున్న కాలంలో కోరుట్ల నియోజకవర్గం హైదరాబాద్‌తో పోటీపడేలా మరెన్నో కంపెనీలు తీసుకురావడానికి సహకరించాలన్నారు. ఐటి కంపెనీ ఉద్యోగులు మాట్లాడుతూ కోరుట్లలో ఐటి కంపెనీ ఏర్పాటు చేయడం ద్వారా దూర ప్రాంతాలకు వెళ్లనవసరం లేకుండా, కోరుట్లలోనే ఉద్యోగాలు వచ్చేలా కృషి చేసిన సంజయ్‌కు ధన్యవాదాలు తెలుపు



తున్నామన్నారు. అనంతరం ఐటి ఉద్యోగులు వారు చేస్తున్న ఉద్యోగం, ఎక్పీరియర్స్‌ను అడిగి తెలుసుకొని, పలు సలహాలు, సూచనలిచ్చారు. ఈ కార క్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, పీఆర్బీయం కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్‌కుమార్, ఐటీ ఉద్యోగులు, పార్టీ యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

## బెస్ట్ టీచర్ పెండెం రజితకు సన్మానం

కథలాపూర్, ప్రభాతవార్త



గత 13సంవత్సరాలుగా వివిధ పాఠశాలలో పనిచేస్తూ ఈ సంవత్సరం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా బెస్ట్ టీచర్ అవార్డుకు మండలంలోని గంబీర్‌పూర్‌కు చెందిన పెండెం రజిత ఎంపికయ్యింది. ఈ అవార్డును ట్రాస్మ యూనియన్ అందజేయగా, రజితను పలువురు టీచర్లు అభినందించారు. .

## ఏపీ సీయం దిష్టిబొమ్మ దగ్ధం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్ట్‌కు నిరసనగా కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ మానుక ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైఎస్. జగన్ దిష్టిబొమ్మను స్థానిక అయ్యప్పగుట్ట ప్రాంతంలోని వేములవాడ రహదారిపై దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అ క్రమ అరెస్ట్ ఖండియస్తూ చంద్రబాబు జోలికి, తెలుగుదేశం పార్టీ జోలికి వచ్చినా అంతరం చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, కోరుట్ల, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల అధ్యక్షులు ఎనుగందుల శ్రీనివాస్, జక్రిపోతుల చందు, గుజ్జుల రమేష్, ఎండి. సాదుల పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు పెరిగిన వేతనాలు ఇవ్వాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెరిగిన వేతనాలు, పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని కోరుతూ స్థానిక సి.ప్రభాకర్ భవన్‌లో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు మాట్లాడుతూ గత నెల కిందట కార్మికుల సమస్యలపై నిరవధిక సమ్మె రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సందర్భంగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రాష్ట్ర సచివాలయంలో డీఈఓల సమీక్ష సమావేశంలో పెంచిన గౌరవ వేతనాలు ఇతర సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారని, ఇప్పటికీ అమలు చేయడం లేదన్నారు. డిమాండ్ల సాధన కోసం గతంలో తాత్కలికంగా నిలిపివేసిన నిరవధిక సమ్మెను తిరిగి ఈ నెల 20నుండి వంటలు బంద్ చేసి కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు కొంక భాగ్య, సంగం పద్మ, దగ్గుల పరమేశ్వరి, హైమద్‌బేగం, గంగు పాల్గొన్నారు

## వావిలాల పవన్‌కుమార్‌కు ఇంపాక్ట్ బెస్ట్ ఫెర్ఫామెన్స్ అవార్డు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణానికి చెందిన వావిలాల పవన్‌కుమార్‌కు ఇంపాక్ట్ బెస్ట్ ఫెర్మామెన్స్ అవార్డు దక్కింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని కళా భవన్‌లో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో పవన్‌కుమార్‌కు ఇంపాక్ట్ బెస్ట్ ఫెర్ఫామెన్స్ అవార్డు స్వీకరించారు. గత కొంత కాలంగా వివిధ అంశాల్లో అవగాహన, చైతన్య శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న పవన్‌కుమార్ 2023 ఏడాదికి గాను బెస్ట్ పెర్ఫామెన్స్ కింద ఈ అవార్డు దక్కింది. ఈ మేరకు జరిగిన ఒక కార్యక్రమంలో ఈ అవార్డును విశ్రాంత ఐఎఎస్, లోక్ సత్తా పార్టీ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా వావిలాల పవన్‌కుమార్ స్వీకరిం చారు. ఈ సందర్భంగా పవన్ కుమార్‌ను అతని సన్నిహితులు అభినందించారు.



# కోరుట్ల వార్త



## ఎంపిడివో కార్యాలయంలో కాళోజి జయంతి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కాళోజి నారాయణ రావు జయంతిని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోట నారాయణ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట ఉద్యమనికి అయన రచనలతో స్పూర్తి నింపిన కవి అన్నారు. ఈకార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఎంపీడీవో శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు ఖయ్యూం, కార్యలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మెయిన్ పైపులైన్ మరమ్మత్తు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని కల్లూర్ గ్రామంలోని బ్రిడ్జిపైన ఉన్న మిషన్ భగీరథ



మెయిన్ పైపులైన్ భారీ వర్షలకు కొట్టుకపోవాడంతో శనివారం సర్పంచ్ వనతడుపు అంజయ్య మరమ్మత్తు చేశారు . ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంకె రాకేష్, ఎంపీటీసీ చిట్నెని లతరమేష్, వార్డు సభ్యుడు గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## త్రిశక్తి ఆలయంలో అమ్మవారికి 216నైవేద్య ప్రసాదాల సమర్పణ

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని ఝాన్సీ రోడ్‌లోని త్రిశక్తి ఆలయంలో భక్తులు 216 నైవేద్య ప్రసాదాలు శనివారం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, కుంకుమపూజలు చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు కటుకం గణేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం సైతం శ్రావణ మాస వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్, సంఘ సభ్యులు చింతకింది సత్యనారాయణ, సిరిపురం రాజ్‌కుమార్, ఆలయ పూజారి శివ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**-జిల్లా స్వీప్ నోడల్ అధికారి కుందారపు లక్ష్మినారాయణ**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇందుకోసం మహిళ సంఘాల సభ్యులు ప్రతి స్వశక్తి సంఘు సభ్యురాలి వారిగా సర్వే చేయాలని,ఆ ఇంటిలో ఇంకా ఎవరైనా ఓటరుగా నమోదు కానీ వారు ఉంటే ఫారం-6 ద్వారా నమోదు చేయించాలని,నివాస మార్పులు, వృద్దులు, వికలాంగులకు ప్రత్యేక గుర్తింపు కార్డు కొరకు ఫారం-8 ఇతర అభ్యంతరాలు, తొలగింపు ఉంటే ఫారం-7 బిఎల్‌వోలకు ఇవ్వాలని జిల్లా స్వీప్ నోడల్ అధికారి కుందారపు లక్ష్మినారాయణ అన్నారు.ఆయన జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్, అనంతారం గ్రామాల్లో శనివారం మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఓటరు అవ గాహన కార్య క్రమాలకు హాజరై,జిల్లాలో ఓటింగ్‌పై, ఓటరు నమోదుపై పెద్ద ఎత్తున అవగాహన కార్య క్రమాలు నిర్వహించడం జరు గుతుందని, గ్రామాల్లో ప్రత్యేక కార్య క్రమాలు,అవగాహన సమావే శాలు,ర్యాలీలు, రాంగోళి,మోహాంది కార్యక్రమాలు,సాంస్కృతిక శాఖ ద్వారా పాటలతో అవగాహన కల్పించడం జరుగుతుందని,గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు, అవగాహన సమావేశాలు, అవగాహన కల్పించడం జరుగుతుందని గ్రామ పంచాయతీలు,సెర్ప్ సిబ్బంది,మహిళ సంఘాల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, భారతదేశ పౌరులుగా తమ వంతు భాధ్యతగా ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేయించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎల్ల గంగానర్సు,రాజయ్య,జంగ జలేంధర్,ఎపియం వోదెల గంగాధర్,గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్,వెంకట్ నారాయణ,సిసిలు పి. గంగారాం, సిహెచ్ సంతోష్, సమాఖ్య అధ్యక్షు రాళ్ల శ్రీలత, సుకన్య,లత వివోఏలు గంగభవాని, లోక్య, స్వప్న,అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఆంధ్రలో ప్రజాస్వామ్యం అపహాస్యం అయింది

**టిడిపి నేత మహంకాళి రాజన్న ధ్వజం**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ అధినేత,ఎపి మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు అరెస్టుతో ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యిందని జగిత్యాల నియోజకవర్గ టీడిపి కన్వీ నర్ మహంకాళి రాజన్న అన్నారు.చంద్రబాబు నాయు డు అక్రమ అరెస్టును నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్ చౌరస్తా వద్ద ఎపి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఇది ఒక దుర్దినం అని, ప్రజాస్వామ్యం కే బ్లాక్ డేగా ఆయన అభివర్ణించారు.అభివృద్ధి ప్రధాత,సంక్షేమానికి మారుపేరు అయిన చంద్రబాబుపై తప్పుడు కేసులు గర్హనీయం అన్నారు.16 నెలలు జైల్లో ఉన్న జగన్ మదిలో పాలనా విధానం పక్కనపెట్టి ప్రతి పక్షం నేతలను జైల్లో పెట్టాలని కంకణం కట్టుకున్నారేమో అని ఏద్దేవా చేశారు.చంద్రబాబు అరెస్టు జగన్ పతనానికి నాంది అని,ఈ దుచ్చర్యతో జగన్ తన గోతి తానే తవ్వుకున్నాడని విమర్శించారు.చంద్రబాబు అరెస్టు ముమ్మాటికీ రాజకీయ కక్ష్యే అని,రాబోయే ఎన్నికల్లో జగన్‌కు ఆంధ్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్తార న్నారు.బాబు అరెస్టును జగిత్యాల టిడిపి పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని,ప్రజాక్షేత్రంలో బాబు అరెస్టుపై భేషరతుగా క్షమాపణ చెప్పాలని రాజన్న డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఓరుగంటి భార్గవ్‌రాం,సంబరి సంతోష్,కందూకూరి తిరు పతి,సామ నారాయణరెడ్డి,గడ్డం భాస్కర్‌రెడ్డి, మారంపెల్లి సాయిలు,నాయిని రాజేంధర్‌గౌడ్, బొల్లారపు రాజేశం,ఉప్పల రామకిష్టయ్య,చెట్‌పల్లి రాజనర్సయ్య,ముంజల నరేష్‌గౌడ్,కొండా శ్రీధర్,బత్తుల కొండయ్య,నక్క లక్ష్మణ్,ఆవుల రాయుడు,స్వర్గం వెంకటేష్,రమేష్,మగ్గిడి గంగాధర్,అఖిల్,జున్ను మల్లయ్య,అక్కినపెల్లి కాశీనాథం,కోలుగురి ప్రసాద్‌రావు ఉన్నారు.

## జగిత్యాల బిజెపి అసెంబ్లీ అభ్యర్థిగా డా.శైలేంధర్‌రెడ్డి ధరఖాస్తు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల అసెంబ్లీ స్థానంలో బిజెపి అభ్యర్థిగా తాను పోటీ చేయడానికి సిద్దంగా ఉన్నానని బిజెపి నాయకులు డా.ఎడమల శైలేంధర్‌రెడ్డి హైదరబాద్‌లోని బిజెపి కార్యాలయంలో ధరఖాస్తు చేశారు.శనివారం రాష్ట్ర బిజెపి కార్యాలయంలో ఎమ్మెల్యే టికెట్‌ను ఆశిస్తూ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డా.శైలేంధర్‌రెడ్డి తన అప్లికేషన్ సమర్పించారు.ఈ సందర్బంగా డా.శైలేంధర్‌రెడ్డి మాట్లాడుతూ స్వతహాగా వైద్యుడిగా నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడనన్నారు.బిజెపిలో చేరిన నాటి నుండి ప్రజల మధ్యలో ఉంటూ బిజెపి లక్ష్యాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలకు చేరువలో ఉన్నానన్నారు. బిజెపి రాష్ట్ర పార్టీ తన ధరఖాస్తును పరిశీలించి పోటీకి అవకాశం ఇస్తే విజయం సాధించేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానని డా.శైలేంధర్‌రెడ్డి పేర్కొన్నారు.ఆయన వెంట సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్‌గౌడ్,పట్టణ కోశాధికారి కొక్కిన సత్యంగౌడ్, కోటగిరి వినయ్‌కుమార్,బండపల్లి రాజశేఖర్,బద్దం వేణుగోపాల్‌రెడ్డిలు ఉన్నారు.

## జిల్లాలో కాళోజి విగ్రహం ఏర్పాటు చేయాలి

**-సీనియర్ సిటిజన్స్,పెన్షనర్ల ఆధ్వర్యంలో కాళోజి జయంతి**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలో కాళోజి విగ్రహం ఏర్పాటు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను తెలంగాణ పెన్షనర్స్,సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్లు కోరాయి.కాళోజి జయంతి,తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలు ఆయా సంఘాల కార్యాలయాల్లో ఆ సంఘాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో వేర్వేరుగా సంఘ ప్రతినిధులతో నిర్వహించారు.కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్బంగా 16 మంది కవులను రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ జిఆర్ దేశాయ్,హరి అశోక్‌కుమార్ చేతుల మీదుగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించడం,వరంగల్‌లో వైద్య కళాశాలకు కాళోజి పేరు పెట్టడం తెలంగాణ ప్రజలందరూ గర్వించదగ్గ విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్,సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,అసోసియేట్ అధ్యక్షుడు పిసి హన్మంతరెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్‌రావు,సంయుక్త కార్యదర్శి వనమాల సత్యనారాయణ,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,ఎండి యాకూబ్,ఎక్బాల్,బొబ్బాటి కరుణ,విజయలక్ష్మి,జిల్లా,మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గల్ఫ్ బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**-ఎన్నారై సెల్ గల్ఫ్,మిడిల్ ఈస్ట్ కన్వీనర్ నరేంద్ర పన్నీరు**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



రాజ్యాంగంలోని ముఖ్యాంశాలు పుస్తకాన్ని గల్ఫ్ జెఎసి నాయకులు,తెలంగాణ బిజెపి ఎన్నారై సెల్ గల్ఫ్,మిడిల్ ఈస్ట్ కన్వీనర్ నరేంద్ర పన్నీరు జగిత్యాల జిల్లా వివిరావుపేట్ వెళ్లి గల్ఫ్ కార్మికుల కుటుంబాలను కలవడం జరిగింది.ఈ సందర్బంగా గ్రామంలోని గల్ఫ్ కుటుంబ సభ్యుల యోగ,క్షేమాలు తెలుసుకొని ఎన్నారై పాలసీ,గల్ఫ్ బోర్డు యొక్క ఆవశ్యకతను వివరించారు.గల్ఫ్ కుటుంబ సభ్యులకు రాజ్యాంగంలోని ముఖ్యాంశాలు పుస్తకాన్ని బహుకరించారు.అనంతరం గల్ఫ్ జెఎసి నాయకులు బిజెపి ఎన్నారై సెల్ పెనుకుల అశోక్‌తో కలిసి గోదావరి ఒడ్డున ఉన్న గంగమ్మ తల్లి దేవాలయం వెళ్లి గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ మండల ఓబిసి అధ్యక్షుడు బసవరాజుల సంతోష్,మండల ఉపాధ్యాక్షుడు గోస్కుల రాకేష్,పెనుకుల రమేష్,పెసల రమేష్,మిణుగు రాధాకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల బిజెపి అభ్యర్థిగా భోగ శ్రావణి ధరఖాస్తు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుండి బిజెపి పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరుతూ శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ధరఖాస్తు సమర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి.

## ఓటుహక్కు నమోదుపై ప్రజలకు కళాజాత కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లాలో న్యూబస్టాండ్ ఏరియాలో శనివారం బస్టాండ్ ఆవరణలో 18 సంవత్సరాలు నిండిన యువత యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ప్రత్యేక కార్యక్రమాన్ని సడన్ సర్‌ప్రైజ్ ప్లాస్మా ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజలు ఓటు హక్కు పొందడం కొరకు ఈనెల 19 చివరి తేదిగా ఉన్నదని కళాజాత కార్యక్రమం పాటల రూపంలో తెలుపనైనది.కావున ప్రజలందరూ ఓటు హక్కును నమోదు చేసుకొని వచ్చే ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారి లక్ష్మినారాయణ,సాంస్కృతిక సారథి జిల్లా కో ఆర్డినేటర్ రాగుల పరుశురామ్‌గౌడ్,మహిపాల్, రాజేంధర్, పోచయ్య,అశోకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన

మల్యాల,ప్రభాతవార్త :

మల్యాల మండలం ముత్యంపేటలో పోషణ మాసంలో భాగంగా శనివారం రోజు అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల విశిష్టతపై అవగాహన నిర్వహించారు.ఈ సందర్బంగా పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమని,తల్లులకు పిల్లలకు పోషకాహారం అందించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అంగన్వాడీ టీచర్లు పేర్కొన్నారు.పిల్లల బరువు పెరుగుదల ఎత్తు పరిసరాల పరిశుభ్రత పోషకాహారులపై తల్లులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తాళ్ల శోభారాణి,మమత,గంగశారద,పద్మ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన కడంబా గ్రామ నాయకులు

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని కడంబా గ్రామానికి చెందిన సుమారు 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శనివారం రాత్రి స్థానిక ఎమ్మెల్యే నివాసంలో ఉషణబోయిన శంకర్, సంతోష్‌ల ఆధ్వర్యంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కోనేరు కృష్ణారావు బీఆర్ఎస్ పార్టీ జెండాలను కప్పి పార్టీలో ఆహ్వానించారు.

# మెగా లోక్ ఆదాలత్‌తో సమస్యలు సత్వరం పరిష్కారం

**-మెట్‌పల్లి మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్**

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త : మెగా లోక్ ఆదాలత్‌తో సమస్యలు సత్వరం పరిష్కారం అయ్యాయని మెట్‌పల్లి మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, గృహ హింస, మెయింటెనెన్స్ కేసులు శనివారం నిర్వహించిన మెగా లోక్ ఆదాలత్‌లో పరిష్కారం అయినట్లు తెలిపారు. ఇట్టి లోక ఆదాలత్‌లో సివిల్ కేసులు పరిష్కారం అయితే కోర్టు ఫీజు వాపసు వస్తుందని సివిల్ క్రిమినల్ కేసులు పరిష్కారం అయితే అప్పిల్‌కు వెళ్ళే అవకాశం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, న్యాయవాదులు తెడ్డు ఆనంద్, మగ్గిడి వెంకటనర్సయ్య, మన్నె గంగాధర్, నర్సయ్య, సురక్ష, భూషణ్, ప్రభాకర్, భానుమూర్తి, సుదాకర్, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల చూపు.....కమలం వైపు

**-బిజెపిలో భారీగా పెరుగుతున్న చేరికలు**

మల్లాపూర్ - ప్రభాతవార్త : ప్రధాని మోడీ నాయకత్వంపై నమ్మకంతో యువత, మహిళలు ఇలా అన్ని వర్గాల ప్రజలు బిజెపి వైపు అడుగులు వేస్తున్నారాని బిజెపి నియోజకవర్గ నాయకుడు సురభి నవీన్ తెలిపారు. శనివారం మల్లాపూర్ మండల కేంద్రంలో పర్యటించిన సురభి నవీన్, కన్వీనర్ సుఖేందర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో మండలంలోని నడికూడ గ్రామంలో సుమారు 80మంది, మొగిలిపేటలో వివిధ గ్రామాలకు చెందిన మహిళలు, యువకులు సుమారు 400 మంది బిజెపిలో చేరగా వారికి కండువ కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ మేరకు సురభి నవీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ చేస్తున్న అవినీతి, దోపిడి పాలనకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో మరింత మంది బిజెపిలో చేరడానికి సిద్దంగా ఉన్నారాని తెలిపారు. భవిష్యత్‌లో అన్ని వర్గాల ప్రజల సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ గడ్డపై కాషాయ జెండాను ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల బిజెపి అధ్యఉడు ముద్దం సత్యనారాయణగౌడ్, నాయకులు అనిల్‌కుమార్,



శక్తి కేంద్ర ఇంచార్జిలు, బూత్ కమిటి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి ఎస్సి, బిసి మైనార్టీ బంధు పథకాలు వర్తింపజేయాలి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



అర్హులైన వారందరికి ఎస్సి, బిసి మైనార్టీ బంధు పథకాలు వర్తింపజేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జగిత్యాల జిల్లా, కోరుట్ల, జగిత్యాల ధర్మపురి నియోజకవర్గంలో అర్హులైన ఎస్సి, బిసి, మైనార్టీ పేద ప్రజలకు బంధు పథకాలు అందజేయాలని స్థానిక మంత్రి, ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రజలకు ఇప్పటి దాకా బిసి, ఎస్సి, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగులకు ఋణాలు ఇవ్వలేదని ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిదులు ఆలోచించి పార్టీలక తీతంగా పథకాలు అందజేయాలని కోరారు. ఈ పథకాలలో కొంత మంది ప్రజాప్రతినిధులు కమీషన్లు తీసుకుని పేదవారికి అన్యాయం చేస్తున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు కమీషన్లు తీసుకోకుండా ఎమ్మెల్యేలు చొరవ తీసుకోవాలని లేని యెడల బిఎస్పి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు బోనగిరి అమర్, రాంపల్లి బాలరాజు, సురాజ్, సత్యం, గోరుమంతుల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న మెట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



హైదరాబాద్‌లోని టిఎస్ఆర్టీసి కళా భవన్‌లో బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరం శనివారం జరిగింది. ఇట్టి శిబిరంలో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఇంచార్జి మానిక్‌రావు, కొప్పుల రాజు, ఉత్తమ్‌రెడ్డి, శ్రీధర్ బాబు, వంశీచంద్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొనగా మెట్‌పల్లి మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి, మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు అంజిరెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, చిరంజీవి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న వినాయక చవితి జరుపుకోవాలి

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త : కాగజ్‌నగర్ పట్టణంలోని స్థానిక త్రినేత్ర శివాలయంలో ఏర్పాటు చేసిన శనివారం మీడియా సమావేశంలో శ్రీ ముద్దు రాజేంద్రప్రసాద్ శర్మ, సాయిరాం, ఓంకార్ శర్మ, రాజేందర్ శర్మ, షణ్ముఖచారి, భజరంగ్‌దళ్ సభ్యులు వినాయక చవితి నిర్ణయం తీసుకున్నారు. పరిసర ప్రాంతంలో ఈనెల 18న సోమవారం రోజున జరుపుకోవాలని మన ప్రాంత వాడుకలో పంచాంగాల్లో అదే విధంగా ఉందన్నారు.

# ఘనంగా ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాకవి కాళోజి జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన చిత్రపటానికి శనివారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా కవి కాళోజి రచనలు, కవితలతో ప్రజలను చైతన్యపరిచారాని తెలిపారు. గొప్పవ్యక్తుల అడుగుజాడల్లో నడుస్తూ స్మరించుకోవాలని సూచించారు. రఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చంద్రశేఖర్‌రావు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో...

ప్రజాకవి కాళోజి జయంతిని పురస్కరించుకుని మల్లాపూర్ మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ ఆధ్వర్యంలో తెలంగాణభాష దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సబ్యులు రుద్ర రాంప్రసాద్, ముత్యాల రమేష్, పద్మశాలి మండలాధ్యక్షుడు అయ్యోరి దశరథం, సిరిపురం రవీంధర్, పెంబి మహేంధర్, సభ్యులు మహేష్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



# చంద్రబాబుని అక్రమ అరెస్టు చేయించడం సిగ్గుచేటు

**- ఐటిడిసి రాష్ట్ర కార్యదర్శి సొల్లు రంజిత్**



ఓదెల,ప్రభాతవార్త : మండలంలోని పొత్కపల్లి ప్రెస్ క్లబ్‌లో జీలకుంట గ్రామానికి చెందిన సొల్లు రంజిత్ తెలంగాణ తెలుగుదేశం అనుబంధ సంఘం ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సొల్లు రంజిత్ మాట్లాడుతూ 41 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నడు ఎక్కడ ఎప్పుడు అవినీతి మచ్చలేని ఏకైక నాయకుడు తెలుగు రాష్ట్రాల్లో ఒకే ఒక్కడు తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అలాంటి వ్యక్తిపై అధికార దుర్వినియోగంతో ఓటమి భయంతో నంద్యాలలో తెల్లవారు నోటీసులు ఇవ్వకుండా ఏ కేసు పైన ఆరెస్టు చేస్తున్నామో చెప్పకుండా అక్రమంగా చంద్రబాబుని ఆరెస్టు చేయడం వైఎస్ఆర్సీపీ అధికార దుర్వినియోగానికి నిదర్శనం వారు మండిపడ్డారు. అక్రమ అరెస్టులను చేయడం రెండు రాష్ట్రాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు దీనిని తీవ్రంగా ఖండించడం జరుగుతుంది. రానున్న రోజుల్లో వైఎస్ ఆర్సీపికి తగిన గుణపాఠం చెప్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిసెంట్ పాఠశాలలో గ్రీన్ డే వేడుకలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త : కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామ శివారులో ఉన్న



క్రిసెంట్ ఆంగ్ల పాఠశాలలో శనివారం గ్రీన్ డే వేడుకలను ఘనంగా జరిపారు. పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ ఆయాజ్,ఇప్పలపల్లి సర్పంచ్ మర్రి సంగీత,పెగడపల్లి సర్పంచ్ ఆరెల్లి సుజత రమేష్‌లు,హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు చేసిన పలు సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు కలిసి మొక్కలు




నాటారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యజమాన్యం మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం క్రిసెంట్ పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ ఆయాజ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి విరివిగా మొక్కలు నాటి పెంచాలన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని విరివిగా మొక్కలు నాటితేనే కాలుష్యం నివారణ చెంది వచ్చే తరాలకు మంచి వాతావరణాన్ని అందించిన వాళ్లమైతామన్నారు. చెట్లను పెంచడంతో పాటు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటామన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ ఆయాజ్,క్రిసెంట్ పాఠశాల సీఈవో తహబిలాల్,పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ నసీర్,ఉపాధ్యాయులు బైరి రాజావీరు,జాఫర్ ఆలీ,నాజిమ్, పద్మజ,మౌనిక,ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 60 సీట్లు కేటాయించాలి

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త ః వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 60 సీట్లు తప్పని సరిగా కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు. శనివారం సిరిసిల్ల పట్టణంలోని బీసీ భవనంలో హైదరాబాద్‌లో జరిగే బీసీల సింహగర్జన బహిరంగ సభకు సంబందించిన గోడ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హన్మాండ్లు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాదికారం దక్కినపుడే సామాజిక న్యాయం చేకూరుతుందని, మెజారిటి ఓట్లు బీసీలవి అయినపుడు అసెంబ్లీలో కూడ మెజారిటి సీట్లు ఇవ్వాలన్నారు. కులానికో సీటు బీసీలకే ఓటు మేమెంతో మాకంత అనే బీసీ బీసీ నినాదంతో ముందుకెళుతున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలు 60 శాతం జనాబా ఉన్నారని అయితే చట్ట సభల్లో మాత్రం 20 శాతం మాత్రమేనని పర్శ హన్మాండ్లు అన్నారు. త్యాగాలు బీసీలయినపుడు బోగాలు మాత్రం అగ్రవర్ణాలయితే అంతకంటే దురదృష్టకరం ఏది లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక శాతం జనాబా ఉన్న బీసీలకు టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు 60 సీట్లకు టికెట్లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రకటించిన 115 మంది అభ్యర్థులకు కేవలం 23 మంది మాత్రమే బీసీలు ఉన్నారని ఈ విషయంలో సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లు పునరాలోచన చేయాలన్నారు. రాజకీయ పార్టీలను నమ్ముకుని బీసీలు జెండాలు మోసి జిందాబాద్‌లు కొట్టి అనేక త్యాగాలు చేస్తే బీసీలకు మొండి చెయ్యి చూపిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అయిన బీసీలకు 60 సీట్లు కేటాయిస్తదో ఆ రాజకీయ పార్టీకి మద్దతిస్తామని



ఒక వేళ ఏ రాజకీయ పార్టీ కూడ బీసీలకు 60 సీట్లు కేటాయించక మోసం చేస్తే తప్పకుండ బీసీల కోసం ఒక రాజకీయ పార్టీని కూడ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగే బీసీ సింహ గర్జనకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షుడు వీరవేణి మల్లేష్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్, పట్టణ అద్యక్షుడు బట్టు ప్రవీణ్, నాయకులు కమలాకర్, తిరుపతి, నవీన్, మహేష్, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.




## ఎ17 బెటాలియంలో కాళోజి నారాయణ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్ధాపూర్‌లో 17వ బెటాలియంలో కాళోజి నారాయణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం బెటాలియంలో కాళోజి చిత్రపటానికి బెటాలియం ఇంచార్జ్ కమాండెంట్ శ్రీనివాస్ పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమాండెంట్ మాట్లాడుతూ కవిగా స్వాతంత్ర్య సమరయెధుడిగా కళోజి కలాన్ని అయుధంగా చేసుకుని తెలంగాణ సంస్కృతి పెంపోందించడంలో కీతక పాత్ర పోషించారన్నారు. అయన చేసిన సేవలకు గుర్తుగా కాళోజి పుట్టిన రోజు సెప్టెంబర్ 9 తెలంగాణ భాషా దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిందని కాళోజి తెలుగు, హిందీ, ఉర్దు కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయితగా ప్రఖ్యాతగాంచాడని అని అన్నారు. రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజి దిట్ట నా గొడవ పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా నిక్కచ్చిగా కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్త గడించారు అని తెలంగాణ ప్రజల అర్తి అవేదేన అగ్రహం అతను గేయాల్లో కనబడతాయని అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా సముద్రాల అనిల్ నియామకం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మానకొండూర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన సముద్రాల అనిల్ ను నియమిస్తూ శనివారం నియోజక వర్గ యూత్ అద్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, కరీంనగర్ డిసీసీఅద్యక్షులు, మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జీ డా. కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ అద్యక్షులు పడాలరాహుల్, ప్రధాన కార్యదర్శి బోయిని కృష్ణ బాబు, తిమ్మాపూర్ మండల నాయకులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపిన మున్నూరు కాపు సంఘం నాయకులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మానకొండూర్ ఎమ్మెల్యేగా మూడవ సారి సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్ రసమయి బాలకిషన్ కు టికెట్ కేటాయించడంతో తెలంగాణ సాంస్కృతిక సారధి ఛైర్మన్ ,మానకొండూర్ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్‌గారిని శనివారం అల్గూనూర్ ఎనిమిదవ డివిజన్ మున్నూరు కాపు సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సల్ల రవిందర్, చిందం మల్లేశం, సల్ల కిష్టయ్య, సల్ల జితేందర్, పురంశెట్టి అనోహర్, సల్ల మహేందర్, చిందం కనుకయ్య, మహేష్, తిరుపతి, కృష్ణ, కనుకయ్యతదితరులు పాల్గొన్నారు.

## భాజపా సిర్పూర్ టికెట్‌కు శ్యామ్‌రావు దరఖాస్తు

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :

సిర్పూర్ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా లెండుగురె శ్యామ్‌రావు దరఖాస్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో సిర్పూర్ నియోజకవర్గం నుండి భాజపా ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ తమకే కేటాయించాలని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లెండుగురె శ్యామ్‌రావు కోరారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి కుమ్రం భీం జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, బీజేపి కుమ్రం భీం జిల్లా ఉపాధ్యాక్షుడు ముత్తు అశోక్ కుమార్, పాల్గొన్నారు.

## నుస్తూలాపూర్‌లో పోచమ్మతల్లి, నాగదేవతల విగ్రహ ప్రతిష్ట

తిమ్మాపూర్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని నుస్తూలాపూర్ గ్రామంలో పోచమ్మతల్లి, నాగదేవతల విగ్రహప్రతిష్ట మహోత్సవం శనివారంభక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. నుస్తూలాపూర్ సర్పంచ్ బిఆర్ఎస్ మండల అద్యక్షులు రావుల రమేష్ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోశ్చరణలు, మంగళ వాయిద్యాల మద్య హోమం, టప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భేతి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ కొత్త తిరుపతి రెడ్డి, వంగల శ్రీనివాస్‌రెడ్డి, నూనె సురేష్‌రాజిరెడ్డి, పడాలరామస్వామి, నరసయ్య యాదవ్, గట్టయ్యయాదవ్, రమణాచారి, రవింద్ర చారి, బ్రహ్మచారి, అంజిరెడ్డి, నరసింహారెడ్డి, ఇనుకొండ రాజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, రమేష్, పద్మా, రంజిత్, సంపత్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల బిజెపి టికెట్‌కై రాజేంధర్ ధరఖాస్తు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జున్ను రాజేంధర్ శనివారం ధరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాజేంధర్ మాట్లాడుతూ బిజెపి లక్ష్యాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలకు చేరువలో ఉంటున్నానని, బిజెపి రాష్ట్ర పార్టీ తన ధరఖాస్తును పరిశీలించి పోటీకి అవకాశం ఇస్తే విజయం సాధించేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానని అన్నారు. వీరి వెంట జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం, జిల్లా ప్రవీణ్‌కుమార్, సీనియర్ నాయకులు పిల్లి బాలకృష్ణ, ముత్తినేని వినోద్‌కుమార్, సల్ల సాయి, తదితరులు ఉన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని కీమ్స్ మల్టీస్పెషాలిటి ఆసుపత్రి నందు శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి వెంకటయ్య మెమోరియల్ సర్వీసు సొసైటి ఆధ్వర్యంలో శనివారం 13 మందికి ఉచిత కంటి ఆపరేషన్‌ల నిమిత్తం బెల్లంపల్లి లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రికి పంపించినట్లు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ అనితలు తెలిపారు. ప్రతీ శనివారం ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా ఆపరేషన్‌లు అవసరమున్న 13 మందిని ఉచిత భోజన సదుపాయం ,ప్రయాణ చార్జీలు సమకూర్చి ఆపరేషన్‌ల నిమిత్తం పంపించినట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అవసరమున్న వారికి ఉచిత ఆపరేషన్‌లు చేయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపి, కీమ్స్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## జీ20లోగో పై 20 దేశాల అధ్యక్షుల ఫోటోలు

**-నేత కార్మికుడి మరో అద్భుతం**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల చేనేత కార్మికుడు హరిప్రసాద్ శనివారం మరో అద్భుతం సృష్టించాడు. డిల్లీ వేదికగా ప్రారంభమైన జి20 సదస్సుకు సిరిసిల్ల చేనేత కార్మికుడు హరిప్రసాద్ 20దేశాల అధ్యక్షులు ఫోటోలను భారత దేశ మూడు రంగుల మద్యలో మన దేశ ప్రధాని నరేంద్ర మోడి స్వాగతం పలుకుతున్న చిత్రాన్ని రెండు మీటర్ల వస్త్రానికి ఇరు ప్రక్కల 20లోగో వచ్చే విధంగా వారం రోజులు శ్రమించి దిన్ని నేసినట్లు తెలిపారు. నాకు అవ కాశం కల్పిస్తే మోడిగారికి అందజేస్తానాన్ని అన్నారు. గతంలో టి20 లోగో ప్రధాన మంత్రికి పంపియడం జరిగింని అన్నారు. మంకీ బాత్ ప్రోగ్రాంలో కూడా ప్రస్తావించడం జరిగిందని అన్నారు.

## బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న గౌడ వాసు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల నియోజకవర్గం అభ్యర్థిగా గౌడ శ్రీనివాస్ పోటి చేయుటకు అవకాశం కల్పించవలసిందిగా హైదరాబాద్‌లోని నాంపెల్లి బిజేపి రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి శ్రీనివాస్, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెల్లి వేణుగోపాల్, శ్రీనివాస్, విజయ్, బైరి రాజమల్లు, మురళి, రామోజి శ్రీనివాస్, పాల్గొన్నారు.

# అనర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యేల బంధులుగా మారిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- ఇంటి నిర్మాణం రూ.5 లక్షలను,రూ.3 లక్షలకు కుదించారు.
- దళిత బంధుకు పారదర్శకత వర్తించదా...? - మంత్రి కెటిఆర్ సమాధానం చెప్పాలి
- ఎన్నికల షెడ్యూల్ రాకముందే గ్రౌండింగ్ పూర్తి చేయాలి
- తెలంగాణలో అత్యధికంగా దగా పడింది దళిత సమాజమే
- కాంగ్రెస్ హాయంలో స్థలం ఉన్న వారికి డబ్బులు లేని వారికి ఇల్లు నిర్మించి అందజేశాం
- పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శ



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ప్రతి సంక్షేమ పథకం గృహలక్ష్మి, బిసి, మైనార్టీ, దళితబంధు అనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎమ్మెల్యేల బంధుగా మారిందని మాజీ మంత్రి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.కేవలం డబుల్‌బెడ్‌రూం ఇళ్లకే కాకుండా కంప్యూటర్ ఆధారిత అర్హుల ఎంపిక అన్ని పథకాలను వర్తింపజేయాలని జీవన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాబోయే ఎన్నికల లోపే దళితబంధు గ్రౌండింగ్ చేయకుండ దళితులను ఓటు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం లబ్దిదారుల ఎంపికలో ప్రజా ప్రతినిధుల జోక్యం లేకుండా,అవినీతికి తావులేకుండా పారదర్శకత కోసం కంప్యూటర్ ఆధారంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని చెబుతున్న మంత్రి కెటిఆర్ పారదర్శకత కేవలం డబుల్ బెడ్‌రూం పథకానికేనా అని సంక్షేమ పథకాలకు వర్తిస్తుందా లేదా మంత్రి సమాధానం చెప్పాలన్నారు.కాంగ్రెస్ పాలనలో అర్హులందరికీ ఇళ్ల కేటాయింపు స్థల సేకరణ చేపట్టామని గుర్తు చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్ బెడ్‌రూం పథకం కనుమరుగైందని,ప్రస్తుతం పంపిణీ చేస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లు బిఆర్ఎస్ మొదటి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మించినవేనన్నారు.ఇంటి నిర్మాణ వ్యయం పదేళ్లలో రెట్టింపు కాగా,స్వంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం పేరిట రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని రూ.3 లక్షలకు కుదించారని విమర్శించారు.2022-23లో స్వంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం కోసం ప్రతి నియోజకవర్గంలో 3000 ఇళ్ల నిర్మాణం కోసం రూ.12 వేల కోట్లు కేటాయించి బడ్జెట్లో ఆమోదించినా,ఒక్క ఇల్లు నిర్మించక రూపాయి కూడా ఖర్చు చేయలేదని,జీవన్‌రెడ్డి విమర్శించారు.అలాగే 2023-24లోసైతం మరోమారు స్వంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునే వారి కోసం రూ.12 వేల కోట్లు కేటాయించినా ఆచరణ ప్రక్రియ ప్రారంభం కాలేదన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అత్యధికంగా దగా చేయబడింది దళిత సమాజమేనని ఆయన పేర్కొన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దళితులకు విద్యా,ఉద్యోగాలలో రిజర్వేషన్‌తో పాటు జనాభా ప్రాతిపదికన సంక్షేమ పథకాల్లో సైతం నిధులు కేటాయించాలని పేర్కొన్నారని ఈ మేరకు దళితుల సంక్షేమం కోసం నిధులు కేటాయించి,బడ్జెట్లో ఆమోదించిన రూ.40 వేల కోట్ల నిధులను వెచ్చించకుండ దళితుల హక్కులు కాలరాశారని విమర్శించారు.దళితబంధు పథకం అర్హుల ఎంపిక ప్రక్రియలో కలెక్టర్‌తో పాటు ప్రజాప్రతినిధులని పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసి రెండున్నర నెలలు గడుస్తున్నా ఇంకా స్పష్టత ఇవ్వడం లేదన్నారు.ప్రజాప్రతినిధులు అంటే ఎమ్మెల్యేనా,..ఎంపియా సర్పంచా ఎవరో చెప్పాలని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.దళితబంధు అర్హుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించేలా దరఖాస్తులు ఎక్కడ స్వీకరిస్తారు.గ్రామ సభ ఏర్పాటు చేసి అర్హులను ఎంపిక చేస్తారా..? ఎంపిక ప్రక్రియలో జిల్లా కలెక్టర్ పాత్ర ఏమిటీ వంటి అంశాలపై కలెక్టర్ పత్రికా ముఖంగా ప్రకటన చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరారు. దళితబంధు ఎంపికలో వితంతువులు,ఒంటరి మహిళలకు,ఇప్పటి వరకు లబ్ది పొందని కుటుంబానికి ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ,బిసి,మైనార్టీ సెల్ స్వయం ఉపాధి పథకాలను నిధులు మంజూరు చేయడం నిలిపివేశారని ఆరోపించారు.సంక్షేమ పథకం కావాలంటే అర్హులు ఎమ్మెల్యే చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని ఎద్దేవా చేస్తూనే ఇదేనా పారదర్శకత ఇదేనా ప్రజాస్వామ్యం బిసిబంధు,మైనార్టీ బంధుకు పారదర్శకత వర్తించదా అని జీవన్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపిక కోసం ప్రజా ప్రతినిధుల జోక్యం లేకుండా కంప్యూటర్ ఆధారిత ఎంపిక చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు బండ శంకర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దర రమేష్‌బాబు,కాంగ్రెస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు బొల్లి శేఖర్,సీనియర్ నాయకులు తాటిపర్తి దేవేంధర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య,కౌన్సిలర్ నక్క జీవన్,కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సిరాజోద్దిన్ మన్సూర్,నాయకులు దాసరి సతీష్, నక్క రమేష్,దులూరి సాయి,చందా రాధాకిషన్, మహిపాల్,కాంగ్రెస్ పార్టీ జగిత్యాల రూరల్ మండలాధ్యాక్షుడు జున్ను రాజేంధర్,బండారు స్వామి,జిల్లా మత్స్యశాఖ విభాగం అధ్యక్షుడు తోపారపు రజనీకాంత్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధు పాల్గొన్నారు.

# విద్యావంతుల తయారిలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** విద్యావంతుల తయారిలో ఉపాధ్యాయిల కృషి ఎనలేనిదిని రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యాక్షుడు వినోద్ కుమార్ అన్నారు.శనివారం టాస్మా అధ్వర్యంలో ఉపాధ్యాయ దోనత్సోవం ఉత్తమ ఉపాధ్యాయి పురస్కారల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ పిల్లల ఉజ్వల భవిషత్తు ఉపాధ్యాయిల చేతిలోనే ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు,రెసిడెన్షియల్ పాఠశాలు ప్రారంభించుకున్న ప్రవేటు పాఠశాలలో విద్యార్థులు నాణ్యమైన విద్యా అందుతుందని అన్నారు. ఉపాధ్యాయిలు విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీయాలని అన్నారు. ప్రతి రోజు టీచర్లు విషయంలో అవగాహన తెలసుకొని విద్యార్థుల తెలియజేయండం జరుగుతుందని అన్నారు.మన ఇండియా సుమారు 60 రోజుల ప్రయాణం అనంతరం చంద్రమండంలోకి అడుగు పెట్టాం అని అన్నారు.దాదాపు 15 సంవత్సరం క్రితం నేను చేసిన పనికి దేశంలో లక్షల మంది లాభం పొందారు అని అన్నారు. ప్రవేటు పాఠశాలలో పని చేసే వారు బిఈడి విధంగా చట్టాలనికి కృషి చేసిన దేశంలో ఈ చట్టం వచ్చిందని అని అన్నారు. ట్రాస్మా ద్వారా ప్రవేయిట టీచర్ల సహాయం అందుతుందని అన్నారు. ప్రవేటు టీచర్ల సమస్యలు చాలా ఉన్నాయని వాటి పరిష్కరానికి కృషి చేస్తానాన్ని అన్నారు. మీ సంక్షేమం కోసం సెస్ పై వచ్చే అదాయం నుండి ఇవ్వవచ్చు అన్నారు.మీకు హెల్త్ కార్డు ఉండాలి అంటే పార్లమేంటు చట్టం రావాలని పది సంవ్స తరాల నుండి మాట్లాడుతున్నాని అన్నారు. మీకు సంక్షేమ చట్టం కోసం ప్రయత్నం చేస్తున్న వివిధ రాష్ట్రల్లో ఎంపిలతో మాట్లాడడం జరుతుందని అన్నారు.ప్రభుత్వ ప్రాఠశాలలు ప్రయివేటు పోటి కాదని అన్నారు. భారత దేశంలో జనాభా చాలా పెరుగుతుందని అలాంటప్పుడు విద్యా వ్వవస్థ చాలా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజిలు ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ,టిపిటిడిసి చైర్మన్ గూడురి ప్రవిణ్, బిఆర్ఎస్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి చల్మేడ లక్ష్మి నర్సింహా రావు, జిల్ల అధ్యక్షుడు తోట అగయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జింద కళ, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, దేవేందర్, కోశాధికారి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న హుండీ లెక్కింపులో ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్‌పై వేటు

**మల్యాల, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో గత నెల 9న జరిగిన హుండీ ఆదాయం లెక్కింపులో ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ మారుతి స్వామి బంగారు ఆభరణాలను చోరీకి పాల్పడ్డట్టు అనుమానం ఉందని ఆలయ ధర్మకర్త జున్ను సురేంధర్ ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డిలు దేవదాయ శాఖ కమిషనర్‌కి ఫిర్యాదు చేసిన దరిమిలా,ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ మారుతి స్వామిపైన సస్పెన్స్ వేటుపడింది.ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ అండ్ ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆలయ ఈవో వెంకటేష్ తెలిపారు.ఆలయంలో హుండీ లెక్కింపు సందర్భంగా మారుతి స్వామి చేతివాటం ప్రదర్శించి చోరీకి పాల్పడ్డట్లు అనుమానం ఉందని అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ధర్మకర్త సురేంధర్ సర్పంచ్ తిరుపతిరెడ్డిలు ఆలయ ఈవోకు,ఎండోమెంట్ కమిషనర్ అనిల్‌కుమార్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఎండోమెంట్ ఏడిసి కొండగట్టుకు వచ్చి హుండీ లెక్కింపు సందర్భంగా సిసి పుటేజిలను పెన్‌డ్రైవ్‌లో మార్చుకుని విచారణ చేస్తామని తెలిపిన అనంతరం ఈ కేసుకు సంబంధించి ప్రాథమిక చర్యలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఫౌండర్ ట్రస్ట్ మారుతి స్వామిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.కాగా ఈ సంఘటన సంబంధించి చైర్మన్ నుండి వివరణ కూడా తీసుకున్న తదుపరి చర్యలు కూడా ఉంటాయని భావిస్తున్నారు.కొండగట్టు ఆలయంలో హుండీ ఆదాయం లెక్కింపులో జరిగిన ఈ పరిణామమం ఏకంగా ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ సస్పెన్షన్‌కు గురి కావడం ఆలయ చరిత్రలోనే మచ్చగా మారిందని పలువురు చర్చించుకుంటున్నారు.

## పార్లమెంట్ సమావేశాలలో..

## పలుమార్లు ప్రైవేట్ టీచర్ల సమస్య కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాను

- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్
- ప్రైవేట్ ఉపాధ్యాయులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుంది.. కౌశిక్‌రెడ్డి





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** గడిచిన 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంతో పాటు అనేక రాష్ట్రాలలో ప్రభుత్వ ఆమోదిత పాఠశాలలో ప్రైవేట్ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు సందర్భాలలో పార్లమెంట్‌లలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో గురు పూజోత్సవం సందర్బంగా జిల్లా ట్రాస్మా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆమోదిత పాఠశాలల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు గురు పూజోత్సవ సన్మాన కార్యక్రమానికి బోయినపల్లి వినోద్‌కుమార్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలో బీడి, ఆటో, న్యాయవాదులు అందరికి సంరక్షణ చట్టాలు ఉన్నాయి. ప్రైవేట్ ఉపాధ్యయులకు మాత్రం చట్టాలు లేకపోవడం భాధాకరం అన్నారు. దుర దుష్టవశాత్తు ప్రైవేట్ ఉపాధ్యాయులు చనిపోతే వారి సంరక్షణే లేదని, బడ్జెట్‌లో ప్రైవేట్ ఉపాధాయులకు సంరక్షణ చట్టం కోసం పార్లమెంట్‌లో ఒక న్యాయవాదిగా కొట్లాడానని వినోద్‌కుమార్ అన్నారు. చాలిచాలని జీతాలతో జీవితాలను వెల్లదీస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రైవేట్ ఉపాధ్యాయుల పాత్ర మరవలేనిదని వినోద్‌కుమార్ గుర్తు చేసారు. ప్రజల కదలికల వల్లనే తెలంగాణ ఉద్యమం విజయవంతమైందని, ఆనాడు 32 పార్టీల రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణ సాదించామన్నారు. 2014 సంవత్సరంలో 7778 మెగావాట్ల విద్యుత్ వినియోగంలో ఉంటే నేడు 25వేల మెగావాట్ల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామన్నారు. తెలంగాణలో సాగునీటి, తాగునీటి కష్టాలు తీరాయని, గురుకులాల ద్వారా నాణ్యమైన విద్యను, 32జిల్లాలలో 33 మెడికల్ కాలేజీల ఏర్పాటు, 10వేల మెడికల సీట్లు తెచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదన్నారు. ప్రైవేట్ డ్రాఫ్ట బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం చెందడానికి తయారు చేసానని, ట్రస్మా ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని లక్ష మంది ఉపాధ్యాయులతో భారీ సభ ఏర్పాటు చేయాలని వినోద్‌కుమార్ అన్నారు.

**ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి..:** ఉపాధ్యాయులకు సన్మానం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని, ఆనాడు నాకు విద్యనేర్పిన గురువుల కృషి వల్లనే, ఈరోజు మీ ముందు నిలబడగల్గానని, ఈ సమాజాన్ని తయారు చేసే వారిలో ఉపాధ్యాయులు ముందు వరుసలో ఉన్నారని విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆమోదిత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికి హెల్త్ కార్డులు ఇప్పించడానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని కౌశిక్‌రెడ్డి ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. జనవరి 26, ఆగష్టు15లాగే, సెప్టెంబర్ 5వ తేదిన ఘనంగా గురుపూజోత్సవాన్ని జరుపుకోవడానికి అసెంబ్లీలో ప్రస్తావిస్తానని ఆయన అన్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయుల ఆర్థిక స్థితిగతులు అంతంత మాత్రమే ఉంటుందని, ప్రభుత్వం ఆదుకుంటుందని కౌశిక్ హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు తలచుకుంటే సమాజంలో రాని మార్పు అంటూ ఉండదని, హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పెద్ద మనస్సుతో ఒక్కసారి మీ తొబుట్టువుగా బావించి హుజురాబాద్ ఎమ్మెల్యేగా ఆశీరా ్వదించాలని, మరో సిద్దిపేట, సిరిసిల్ల, కరీంనగర్ లాగా అభివృద్ధి చేసి చూపిస్తానని కౌశిక్‌రెడ్డి హామీ ఇచ్చారు. జమ్మికుంటలో కొత్త ప్రభుత్వ కార్యాలయాలు, ఇల్లందకుంటను టెంపుల్ సిటీగా, హుజురాబాద్‌లో మినీ కలక్టరేట్, జమ్మికుంట-హుజురాబాద్‌లలో ఆర్అండ్‌బి గెస్‌హౌజ్‌ల నిర్మాణం, వావిలాల, చల్లూర్, శనిగరం, మేజర్ గ్రామపంచాయితీలను మండలాలుగా చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది ప్రైవేట్ ఉపాద్యాయుని ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్‌రావు, ఎంపిపి ముసిపట్ల రేణుక, జెడ్పిటిసి శ్రీరాం శ్యాం, ట్రస్మా అధ్యక్షులు శేఖర్‌రావు, కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ కె సుధాకర్‌రావు, పొనగంటి మల్లయ్య, ట్రస్మా డివిజన్ బాధితులు ముసిపట్ల తిరుపతిరెడ్డి, జయభారతి ప్రతాపరెడ్డిలతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నేతలు, వందలాది మంది ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బండి, గంగులది ఫెవికాల్ బంధం

- చీకటి ఒప్పందం ప్రకారమే ఎంపీ బండి సంజయ్ గ్రానైట్ కేసు, ఎలక్షన్ కేసును నీరుగార్చారు
- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఎంపీ బండి సంజయ్‌కుమార్ మంత్రి గంగుల కమలాకర్ ది ఫెవికాల్ బంధం అని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక ప్రెస్ భవన్‌లో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మంత్రిపై ఆరోపణలు చేయడం చీకట్టి ఒప్పందం కుదరగానే కేసులను నీరుగార్చడం పరిపాటి అయిపోయిందని నరేందర్‌రెడ్డి ఆరోపించారు. గ్రానైట్ కేసు, అదే విధంగా ఎలక్షన్ కేసు రెండిటీని వదిలిపెట్టడం జరిగిందని, చివరకు హైకోర్టు కోర్టు సమయం వృధా చేసినందుకు రూ.50వేల ఛార్జీ వేసి సైనిక్ వెల్ఫేర్ ఫండ్‌కు కట్టమని చెప్పిందని, దీన్ని బట్టి వీరిద్దరిది ఎంతటి ఫెవికాల్ బంధమో తెలుస్తుందని నరేందర్‌రెడ్డి అన్నారు. చిత్తశుద్ధితో కేసు కోట్లాడితే గంగుల ఎప్పుడో డిస్ క్వాలిఫై అయ్యే అవకాశం ఉండేదని అన్నారు. ఒకసారి డిస్ క్వాలిఫై అయితే ఆరు సంవత్సరాలు పోటీచేయరాదని అన్నారు. కరీంనగర్‌లో బీజేపీ పార్టీ గంగుల కమలాకర్ కనుసన్నల్లో పని చేస్తుందని, పది మంది కార్పొరేటర్లున్నప్పటికీ ఫ్లోర్ లీడర్‌ను ఎన్నుకోలేదని నరేందర్‌రెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో రెండు పార్టీలు ఒకవైపు కాంగ్రెస్ పార్టీ, ఒకవైపు పోటీ చేస్తాయని కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎండి.తాజ్, శ్రవణ్ నాయక్, అఖిల్, కుర్ర పోచయ్య, దన్న సింగ్, మెతుకు కాంతయ్య, జీడి రమేష్, దండి రవీందర్, నెల్లి నరేష్, షబానా మహమ్మద్, లయన్, ముక్క భాసన్కర్, చంద్రయ్య గౌడ్, కంకానాల అనిల్‌కుమార్, రాజ్‌కుమార్, జ్యోతిరెడ్డి, ఎగ్గడి శారద, శేహెన్ష, ఆశ్రాఫన, మహమ్మద్ భారీ, కీర్తి కుమార్, బషీర్, జిలకర రమేష్, హనీఫ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా గ్రంధాలయంలో ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంధాలయంలో ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాళోజీ జయంతిని మనం తెలంగాణ మాండలిక భాషా దినోత్సవంగా కూడా జరుపుకుంటున్నామని, తెలంగాణ యాసకు, భాషకు గౌరవాన్ని తీసుకొచ్చిన గొప్ప ప్రజా కవి కాళోజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కాళోజీ జీవిత చరిత్రపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఉద్యోగులు గౌతమి, మల్లయ్య, బీ ఆర్ ఎస్ యువ నాయకులు సోమిరెడ్డి నరేష్‌రెడ్డి, బోంకూరి మోహన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త:** నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో కాళోజీ జయంతి సందర్భంగా తెలంగాణ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతిప్రజ్వలన చేసి ఘనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులంతా నృత్యాలతో, ఉపన్యాసాలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పలువురిని అలరించారు. అంతకు ముందు రోజు నిర్వహించిన తెలంగాణ భాషా ప్రాముఖ్యత అనే అంశంపై వ్యాసరచన పోటీలలో భాగంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు వివిధ తెలుగు పండితుల వేషధారణలో వచ్చి కార్యక్రమానికి వెలుగు తెచ్చారు. విద్యార్థులచే నిర్వహించబడిన ఏకపాత్రతాభినయం అందిరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పారమిత పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ఉపాధ్యాయులు, విద్యార్థులందరికీ తెలంగాణ బాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్‌రావు, వినోద్‌రావు, వియుఎం ప్రసాద్, ప్రదానోపాధ్యాయులు



రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, రాము, హరిప్రియ, సరిత, తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధే సిఎం కేసీఆర్ లక్ష్యం

మొదటి పేజి తురువాయి..

జగిత్యాల జిల్లా కేంద్రంలో విరూపాక్షి గార్డెన్స్‌లో శనివారం మైనార్టీ సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కెసిఆర్ కా-తోఫా కవాతిన్ కాభరోసా పథకంలో భాగంగా మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీచేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్‌కుమార్,విద్యాసాగర్‌రావు,సుంకె రవిశంకర్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్,డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి,అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్‌లు పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ కులమత వర్గ భేదాలు లేకుండా అన్ని వర్గాల వారికి సమాన గౌరవం ఇస్తూ వారి అభివృద్ధికై అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.అందులో భాగంగానే మైనార్టీ మహిళలకు వారు అభివృద్ధికై కుట్టు మిషన్లు పంపిణీ చేయడం



జరుగుతుందన్నారు.అంతే కాకుండా కుల సంఘాల అభివృద్ధికి నూతన భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యేలు సంజయ్‌కుమార్, విద్యాసాగర్‌రావు, సుంకె



రవిశంకర్, జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలు అన్నిరంగాలు ఎంతో అభివృద్ధి చెందాయని రాష్ట్రంలో రోడ్లు మంచినీరు సాగునీరు ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రంగాల్లో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందన్నారు. నేడురైతులకు సాగుతాగునీటికి ఎలాంటి డోకా లేదని, భవిష్యత్తులో ఎలాంటి కరువు కాటకాలు రాకుండా ప్రాజెక్టులు నిర్మించడంతో రాష్ట్రంలో నీరు పుష్కలంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చీటి వెంకట్‌రావు,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మైనార్టీ అధికారులు జలీల్,యండి వెస్లీ,జిల్లా అధికారి సాయిబాబా,పట్టణ పార్టీ మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,ప్రజా ప్రతినిధులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## భగవతిలో తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త:** కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ బాష దినోత్సవ వేడుకలను భగవతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ బి.రమణరావు, కరస్పాండెంట్ బి.విజయలక్ష్మి కార్యక్రమాన్ని కాళోజీ ఫోటోను పూలదండతో అలంకరించి దీప ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు తెలంగాణ బాష, యాస గొప్పతనాన్ని, నృత్యగానంతో ప్రదర్శించారు. అన్నింటి కన్నా ముఖ్యంగా చిన్నారులు పరమానందయ్య శిష్యులు అనే హాస్య కథను నాటకీకరణ రూపంలో ప్రదర్శించి అందరిని ఎంతగానో ఆకట్టుకున్నారు. కాళోజీ గొప్పతనాన్ని గురించి తెలుగు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో బి.రమణారావు, విజయలక్ష్మి మాట్లాడుతూ.. మాతృభాషలోని మాధుర్యాన్ని, తెలంగాణ యాసలోని ప్రాముఖ్యతను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అచీవర్స్ పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి ముగింపు వేడుకలు

**కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త:** కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో కృష్ణాష్టమి ముగింపు వేడుకలను చాలా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులు శ్రీ కృష్ణ, గోపిక వేషధారణలతో అలరించారు. అనంతరం విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో చాలా ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు తమ నృత్యాలు, గీతాలతోహోరెత్తించారు. అనంతరం



పాటలు, నృత్యాలు, విచిత్ర వేషధారణ పోటీలు నిర్వఇంచి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి, పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సమగ్ర ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని చేస్తున్న దీక్షకు సంఘీభావం

- రేగులపాటి రమ్య రావు

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించినటువంటి యువత నేడు అదే ఉద్యమాన్ని కొనసాగించాల్సి వస్తుందని, నీళ్లు, నిధులు, ఉద్యోగాలు అనే సామాజిక పోరాటంతో మొదలైన తెలంగాణ ఉద్యమంలో అనేక ఇబ్బందులు పడిన నిరుద్యోగులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం నేడు రోడ్డుపైన కూర్చోబెట్టి తీసుకువచ్చిన ఈ తెలంగాణ ప్రభుత్వాన్ని పెద్దదించాలని, మీ పోరాటంలో మేము సైతం మీ వెంట ఉన్నామని భరోసా కల్పిస్తూ, ఈ పోరాటాన్ని రాష్ట్ర స్థాయిలో తీసుకువెళ్లామని రేగులపాటి రమ్య రావు ఉద్యోగులకు భరోసా ఇచ్చారు. గంగుల కమలాకర్‌పై విరుచుకుపడ్డారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన నాయకుడు అని చెప్పుకుంటున్న గంగుల కమలాకర్ గత 39 రోజులుగా చేస్తున్న ఉద్యమం కనబడం లేదా, మీరు మాత్రం ఏసీ కారులలో తిరుగుతారు అని, ఉద్యోగులు మాత్రం రోడ్డున ఉద్యమాలు చేస్తారని, రాబోయే రోజుల్లో గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.



# మాజీ సర్పంచుల డిమాండ్లను పరిష్కరించాలి

**-మాజీ సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ నారాయణ**

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
గ్రామాలభివృద్ధియే ధ్యేయంగా పనిచేసిన మాజీ సర్పంచుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని జగిత్యాల జిల్లా మాజీ సర్పంచులు కోరుతున్నారు.ఏ రాజకీయ పార్టీ మద్దతు తెలిపినా రాబోయే ఎన్నికల్లో మా సపోర్ట్ ఉంటుందని జగిత్యాల జిల్లా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు మచ్చ నారాయణ అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.మాజీ సర్పంచ్‌ల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ముందు మచ్చ నారాయణ ఆధ్వర్యంలో 6 రోజులుగా మాజీ సర్పంచులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా శనివారం మచ్చ నారాయణ మాట్లాడుతూ ఎంపి,ఎమ్మెల్యే,ఇతర చట్ట సభలకు ప్రాతినిధ్యం వహించిన మాజీలం ఇస్తున్న పెన్షన్ సదుపాయాన్ని మాజీ సర్పంచులకు 10 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.మాజీ సర్పంచులో నిరుపేదలైన వారికి డబుల్ బెడ్‌రూంలు ఇవ్వాలని, హెల్త్‌కార్డులు, ప్రమాద భీమా,భూమిలేని పేద మాజీ సర్పంచులకు 2 ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్రమాజీ సర్పంచుల సంక్షేమం కోసం 100 కోట్ల నిధులు కేటాయించాలని ప్రతి జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలన్నారు.సర్పంచులు మృతి చెందితే ప్రభుత్వమే అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిపి,5 లక్షల ఆర్థిక సాయమందించాలని నారాయణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మా డిమాండ్లను నెరవేరె వరకు




దీక్షలు కొనసాగిస్తామని చెప్పారు..దీక్షలో దుమ్మని బాల ముకుందం,పెంబి పెద్ద మల్లయ్య,ఎండి సలీమ్,పుదరి నర్సయ్య, జలపతిరెడ్డి, రాజగంగారాం,మిట్టపెల్లి మోహన్‌రెడ్డి,మామిడాల గంగాధర్,కొండ్ర గంగాధర్,నల్ల భూమారెడ్డి, బలమూరి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలను పరామర్శించిన జీవీఆర్

**మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 09 :**



మానకొండూర్ మండలం పచ్చునూర్ గ్రామంలో పిన్నింటి సుధాకర్‌రెడ్డి రోడ్డు ప్రమాధంలో తీవ్రంగా గాయపడ్డారు. అలాగే గట్టు దుద్దెనపల్లి లో బండపల్లి సత్తయ్య అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరి బీఆర్ఎస్ నేతలను శనివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి అధ్యక్షులు రామచ గోపాల్‌రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ దాసరి వేణుగోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జ్జీ గుర్రం కిరణ్ గౌడ్, బీఆర్ఎస్ యూత్ నాయకులు పిట్టల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీజేపి టికెట్ బీసిలకు కేటాయించాలి

**ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :**
రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటు కోసం బీజేపి టికెట్‌ను బీసిలకు కేటాయించాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెర్ల రాష్ట్ర నాయకులను కోరారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సిర్పూర్ నియోజకవర్గంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తన అప్లికేషన్ పరిశీంచాలని కోరారు. శుక్రవారం రాత్రి 8 గంటలకు తన అప్లికేషన్ పత్రాన్ని హైదరాబాద్ బిజేపి పార్టీ కార్యాలయంలో అభ్యర్థుల స్వీకరణ కమిటీ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. 60 శాతం బీసి ఉన్న సిర్పూర్ నియోజకవర్గంలో బీసిలకే టికెట్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నియోజకవర్గానికి తనకు చాలా అనుబంధం ఉందని నియోజకవర్గాల్లోని అన్ని మండలాలలో అన్ని గ్రామ పంచాయతీలలోని ప్రజలతో సత్ససంబంధాలు కలిగి ఉన్నానని తనకు బీజేపి టికెట్ కేటాయిస్తే గెలిచే సత్తా చాటుతానని పార్టీ అధిష్టానాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు. బీజేపి పార్టీలో తన సుదీర్గ అనుభవం ఉన్నదని పార్టీ నియమ నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటాని తెలిపారు.

## ఈనెల 11వ తేదీన రక్తదాన శిబిరం

**బెజ్జూర్ ,ప్రభాతవార్త :**
బెజ్జూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 11వ తేదీ సోమవారం బెజ్జూర్ పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని యువకులు 11వ తేదీ ఉదయం 11 గంలకు ఇట్టి శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆయన కోరారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన జీవీఆర్

**మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 09 :**



మానకొండూర్ మండల కేంద్రంలోని చెరువు కట్టపై కొనసాగుతున్న అభివృద్ధి పనులను శనివారం సుడా చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు పరిశీలించారు.చెరువుకట్టపై కొనాసగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్ పృధ్వీరాజ్, ఉప సర్పంచ్ నెల్లిమురళి, బీఆర్ఎస్ నాయకులు గుర్రం కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

**వేములవాడ, ప్రభాతవార్త.**



దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శ్రీ స్వామివారికి ఉదయం మహానా ంయస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, పరివార దేవతలకు అర్చనలు, సాయంత్రం సదస్సు గావించారు. శ్రావణ మాసం శనివారం ఆరుద్ర నక్షత్రం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## మాతృశ్రీ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

**ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :**
మాతృశ్రీ జూనియన్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు గుండి రోడ్డులో గల వాసవిగార్డెన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా ఇంటర్మీడియెట్ జిల్లా విద్యాధికారి శ్రీధర్ సుమన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకుని వాటిని సాధించే దిశగా ప్రయత్నాలు చేయాలని సూచించారు.

# హుజూరాబాద్ వార్త

## లంబాడిపల్లి సర్పంచ్‌గా తిరిగి బాధ్యతలు చేపట్టిన తిరుపతి

**మల్యాల,ప్రభాతవార్త :**



మల్యాల మండలం లంబాడిపెల్లి గ్రామ సర్పంచ్‌గా తిరిగి కటుకూరి తిరుపతి బాధ్యతలు చేపట్టారు.గత సంవత్సరం జూన్ నెల నుండి తిరుపతి గ్రామంలో అందుబాటులో లేకపోవడం వల్ల పల్లె ప్రగతి పంచాయతీ నిర్వహణలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అప్పట్లో ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డికి ఇంచార్జ్జీ కట్కూరి తిరుపతి ఇటీవల మళ్లి గ్రామానికి రావడంతో తిరిగి తన పదవిలో కొనసాగించేందుకు జిల్లా కలెక్టర్‌ను కోరిన దరిమిలా లంబాడిపల్లి సర్పంచ్‌గా మళ్లీ తిరుపతిని బాధ్యతలు నిర్వర్తించేందుకు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు ఆయన గ్రామ పంచాయతీలో సర్పంచ్‌గా బాధ్యతలను చేపట్టారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## కొండ స్వామి ఆలయాభివృద్ధికి విరాళం అందజేసిన భక్తులు

**మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :**



మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలోని శ్రీలక్ష్మి వెంకటేవ్వర స్వామి ఆలయం(కొండ స్వామి)లో కోరుట్ల మండలంలోని మోహన్‌రావుపేట గ్రామానికి చెందిన విరుమల్ల రాధ హనుమంతరావు దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాభివృద్ధికి రూ.10,001లు, అన్నదానంకు రూ.5,001లు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా వారి కుటుంబ సభ్యులైన కోటగిరి దశరథం, వేముల హరికృష్ణ కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు తిరుమలచారి, కమిటి సభ్యులు సురకంటి రాజు, సుంగెపు భూమయ్య, కొరం నల్లగొండయ్య, భక్తులు గంగనర్సయ్య, జగన్, గంగారెడ్డి, మహిపాల్, నాగరాజులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు

**ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :**
కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఎమ్మెల్యే ఆత్రం సక్కు జడ్పిటిసి సభ్యుడు అరిగెల నాగేశ్వరావు, ఎంపిపి మల్లికారర్జున రావులు కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళోజి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్, మైనార్టీ నాయకులు అమర్ బిన్ అహ్మద్, నిషార్, సర్పంచ్‌లు భీమేష్, శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# రామగుండం ప్రజల సేవే పరమావధిగా ముందుకు

**- సంక్షేమ పాలన సిఎం కెసిఆర్‌తోనే సాధ్యం**

**- నియోజక వర్గ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ప్రజల సేవే పరమావధిగా తాను ముందుకు సాగుతున్నానని నియోజక వర్గ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం రామగుండం కార్పొరేషన్ 37వ డివిజన్‌లో ప్రాజ అంకిత యాత్రను ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా డివిజన్‌లోని హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగలహారతులు పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 24గంటల సమయంలో తాను రోజుకు దాదాపు 16గంటలు రామగుండం ప్రజలకు సేవ చేస్తున్నానని అన్నారు. ఈ ప్రజా అంకిత యాత్ర ద్వారా పల్లె నిద్ర, బస్తీ నిద్ర చేపట్టడం జరుగుతుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల్లో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించడం, వారి సమస్యలను తెలుసుకొని సత్వరంగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. రామగుండం కార్పొరేషన్‌లో 350 కోట్ల రూపాయల నిధులతో ప్రతీ డివిజన్‌లో ప్రజలకు మౌళిక వసతులతోపాటు డివిజన్‌లో ప్రజల సమస్యల పరిష్కారం చేశామని అన్నారు. సిఎం కెసిఆర్‌తోనే సంక్షేమ పాలన సాధ్యమని, దేశంలో మరేతర రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడి ప్రజలకు సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు. అంతేగాకుండా తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా దూసుకుపోతూ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తుందని అన్నారు. మరోమారు బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి



తీసుకు రావాలని, సిఎం కెసిఆర్‌ను హ్యాటిక్ కొట్టించాలని అన్నారు. రామగుండం ప్రజలు మరోసారి తనను ఆశీర్వదించి, అసెంబ్లీ మళ్లీ పంపాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు పెంట రాజేష్, కొమ్ము వేణుగోపాల్, దొంత శ్రీనివాస్, కల్వచర్ల క్రిష్ణవేణి, జనగామ కవితా సరోజిని, పాముకుంట్ల భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్ తదితరులున్నారు.

# రూ.58 కోట్లు మాత్రమే కేటాయించడం రామగుండం ప్రజలను అవమానించడమే

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం అభివృద్ధి కోసం రాష్ట్ర మంత్రి కెటిఆర్ డిఎంఎఫ్‌టి నిధులు రూ.58 కోట్లను మాత్రమే కేటాయించడం రామగుండం ప్రజలను అవమానించడమేనని బిఎస్‌పి రామగుండం నియోజక వర్గ అధ్యక్షులు కాసిపేట స్వామి అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేల కోట్ల రూపాయల నిధులను ఈ ప్రాంతం నుంచి తరలిస్తూ, తిరిగి ఈ ప్రాంతానికి కేవలం 58 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం సరైంది కాదని, కనీసం 200 కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిఎంఎఫ్‌టి నిధులు రామగుండం నియోజక వర్గంలో ఏఏ అభివృద్ధి పనులకు కేటాయించారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ రామగుండం ఇన్‌ఛార్జి గోలివాడ ప్రసన్న కుమార్, అంతర్గాం మండల అధ్యక్షుడు చిలుక రాంమ్మూర్తి, నాయకులు సిరికొండ సది, జనగామ మల్లేష్, గద్దల శ్రీనివాస్, రత్నం మధు, తోకల రమేష్, కాసర్ల పోషమల్లు, జీదుల వెంకటేష్ తదితరులున్నారు.

# ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని సిమ్టాస్‌లోని ఫస్టయిడ్ సెంటర్‌లో శనివారం ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ ఎస్.సాంబయ్య హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో గాయపడ్డ కార్మికులకు చికిత్స అందించేందుకు ప్రతీ ఒక్కరూ ఫస్టయిడ్‌పై శిక్షణ పొందాలని తెలిపారు. సింగరేణిలో ప్రతి శాఖల ఉద్యోగులు ఫస్టయిడ్‌లో శిక్షణ పొందాలని సూచించారు. ఆర్జీ 2 ఏరియా పరిధిలటో ఎన్ఐఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫస్టయిడ్ సెంటర్‌లో ఇప్పటి వరకు 47 బ్యాచ్‌లకు విజయవంతంగా శిక్షణను అందించామని తెలిపారు. సింగరేణి పని ప్రదేశాల్లో, రోడ్డు ప్రమాదాల్లో గాయపడుతున్న వారికి చికిత్స అందించేందుకు ఫస్టయిడ్ శిక్షణ తోడ్పాటు అందిస్తుందని చెప్పారు. సింగేణి ఉద్యోగులతోపాటు ప్రైవేట్ ఉద్యోగులు, విద్యార్థులు, అన్ని డిపార్ట్మెంట్ల ఉద్యోగులు అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్ డివైసిఎంఓ డాక్టర్ రమేష్ బాబు, నిమ్ డిజిఎం హుస్సేన్, వైద్యులు ఓ వెంకటేశ్వర్లు, లోకనాథ్ రెడ్డి, ఆదినారాయణ, రెస్క్యూ ఇంస్ట్రక్టర్ ఎస్.భాస్కర్ రెడ్డిలతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# సర్క్యూలర్ ప్రతుల దహనం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి పురోభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తున్న ఉద్యోగుల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బ తీసే విధంగా యాజమాన్యం వ్యవహరిస్తుందని సింగరేణి మైనింగ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ కన్వీనర్ మాదాసి రాంమ్మూర్తి విమర్శించారు. సింగరేణి గని వృత్తి శిక్షణ కేంద్రాల్లో పదవీ విరమణ చేసిన ఉద్యోగులను కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేసే అవకాశాన్ని కల్పిస్తూ జారీ చేసిన సర్క్యూలర్ ప్రతులను ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3పై శనివారం దహనం చేశారు. సింగరేణి నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్య సాధన, ఉద్యోగుల ప్రాణ రక్షణకు ప్రాణాలను ఫణంగా పెట్టి పని చేసే సింగరేణి సూపర్ వైజర్లకు ఎలాంటి గౌరవం లేకుండా చేయడం శోచనీయమని అన్నారు. పని స్థలాలలో విపరీతమైన వేడి, ఆక్సిజన్ కొరత, విష వాయువులను పీల్చుకొని అత్యధిక సమయం గనిలోనే ఉండిపోవడం వలన అనారోగ్యానికి గురవుతున్నామని అన్నారు. భూగర్భ గనులతోపాటు ఓపెన్ కాస్ట్ గనులలో పని చేసే ఉద్యోగులు, అధికారులు సంబంధిత విధులు నిర్వహించలేని పరిస్థితులలో వారికి వృత్తి శిక్షణ కేంద్రంలో పని చేసే అవకాశం ఉండేదని, దానిని కూడా కొంత మంది వ్యక్తుల కోసం కాంట్రాక్ట్ విధానాన్ని ప్రవేశ పెట్ట పూనుకోవడం గర్హనీయమని అన్నారు. కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ అసోసియేషన్ నాయకులు కె.అనిల్ కుమార్, గణేష్, సమ్మయ్య, శ్రీకాంత్, జి.రాజన్న, మదన్ మోహన్, సురేష్, కృష్ణ, సదన్న తదితరులున్నారు.

# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను రామగుండం నియోజక వర్గ టిడిపి ఇన్‌ఛార్జి పెద్దపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో గోదావరిఖని గాంధీ నగర్‌లోని టిడిపి కార్యాలయం ముందు రహదారిపై శనివారం దహనం చేశారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేశారంటూ ఖండించారు. కార్యక్రమంలో పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు కోటగిరి పాపయ్య, ప్రధాన కార్యదర్శి సంగేపు రాజు, పార్లమెంటరీ టిఎన్‌టియుసి అధ్యక్షులు చల్ల రవీందర్, పార్లమెంటరీ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఎండి.వాజీద్, కార్పొరేషన్ బిసి సెల్ అధ్యక్షులు కొండి శ్రీనివాస్, టిఎన్‌టియుసి నాయకులు చిటికెల రాజలింగం, చెవ్వ మల్లయ్య, రాష్ట్ర మహిళా కార్యదర్శి నారెడ్డి స్వరాజ్యం, బరిగెల కళావతి, కూసి నర్మద, మాటేటి లక్ష్మి తదితరులున్నారు.

## పెద్దపల్లి వార్త



# చంద్రబాబు అరెస్ట్ శోచనీయం

**- ఎంపిటిసి గడ్డం రణధీర్ రెడ్డి**

చందుర్తి, ప్రభాతవార్త.



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ చేయించడం అప్రజాస్వామికమని, శోచనీయమని చందుర్తి మండలం బండపల్లి ఎంపిటిసి గడ్డం రణదీర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలను అభి వృద్ధి పథంలో నడిపి రాష్ట్రాలను అన్ని రంగాల్లో అభివృద్ధిచేసిన చంద్ర బాబు నాయుడుని అరెస్ట్ చేయించడం మూర్ఖత్వమని అన్నారు. త్వరలోనే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవీ పోతుందనే నెపంతో ముందస్తుగా చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోరోజు రోజుకు వైఎస్.జగన్మోహన్ చరిస్మా తగ్గిపోవడంతో అరెస్ట్ చేయించారని అన్నారు. చంద్రబాబు అరెస్ట్‌కు జగన్మోహన్ రెడ్డి మూల్యం చెల్లించక తప్పదన్నారు. అవినీతి, మచ్చలేని చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయించడం ఎంత వరకు సమంజసమని అన్నారు. ఇప్పటికైనా బేషరతుగా చంద్రబాబు నాయుడిని విడుదల చేయాలని అన్నారు.

# 100 మంది వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




రామగుండం కార్పొరేషన్ 18వ డివిజన్ పరిధిలోని అల్లూరు గ్రామంలో దీప్తి మహిళా సమితి ఎన్టీపీసీ రామగుండం సహకారంతో 100 మంది వృద్ధులకు శనివారం దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు డాక్టర్ చిన్మయి దాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె చేతుల మీదుగా ఈ దుప్పట్లను పంపిణీ చేశారు. అల్లూరు గ్రామ అభివృద్ధి మరింత కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ సందర్భంగా చిన్మయి దాస్‌ను కార్పొరేటర్ బాదె అంజలి దేవీ సన్మానించారు. కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షురాలు ఉర్జా దేశాయి, వెల్ఫేర్ ఇన్‌ఛార్జి వేముల పద్మశ్రీ, బాల్ భవన్ ఇన్‌చార్జి మంజూల రెడ్డి, జిఎస్ సుహాసినీ, సూర్య ప్రభ కమిటీ మెంబర్స్, కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థాన డైరెక్టర్ ఆరెల్లి సత్యనారాయణ గౌడ్, గ్రామస్తులున్నారు.

# కారుణ్య ఉద్యోగ నియామక పత్రాల అందజేత

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కారుణ్య నియామకాలలో భాగంగా చనిపోయిన, మెడికల్ ఇన్‌వాలిడేషన్ అయిన ఐదుగురు మాజీ ఉద్యోగుల వారసులకు యాజమాన్యం నుంచి జారీ అయిన నియామక ఉత్త ర్వులను శనివారం జిఎం కార్యాలయంలో జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ అందజేశారు. ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందుకున్న వారిలో ఇద్దరు మహిళలున్నారు. అందులో నలుగురికి ఆర్జీ 2 ఏరియాలో, ఒకరికి మందమర్రి ఏరియాలో పోస్టింగ్ ఇస్తూ ఆర్డర్స్ అందజేయడం జరిగింది. వారసత్వంగా తల్లిదండ్రులు అందించిన ఈ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గైర్హాజరు కాకుండా మంచి క్రమశిక్షణతో సీనియర్ ఉద్యోగుల సూచనలు, అధికారుల ఆదేశాలను పాటిస్తూ రక్షణతో పని చేయాలని జిఎం సూచించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డివైపిఎం వంశీధర్, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ చిప్ప సత్యనారాయణ తదితరులున్నారు.

# అయ్యాబాంచన్ అని అడిగే రోజులు పోయాయి

**- బిఎస్పీ పార్టీలో పలువురి చేరికలు**

**- బిఎస్పి పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ దాసరి ఉష**

జూలపల్లి,ప్రభాతవార్త :



అయ్యా బాంచన్ అని అడిగే రోజులు పోయాయన్నారు. శనివారం రోజున జూలపల్లి మండలంలోని కాచాపూర్ గ్రామంలో 36వ రోజు మన ఊరు- మన ఉష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఎస్పి పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి దాసరి ఉష హాజరై గడపగడపకు ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ,బిఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపి ప్రభుత్వాల దోపిడిని ఎండగాడుతూ,ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ బిఎస్పి ప్రభుత్వంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే నేడు కాచాపూర్ గ్రామం నుండి బహుజన్ సమాజ్ పార్టీలో చేరిన మహంకాళి రవి,మహంకాళి సత్తన్న,వడ్లూరి లక్ష్మణ్,అక్కపల్లి శేఖర్,మహంకాళి వెంకన్న, జేజేల రాజేష్,జల్లి అంజయ్య, మహంకాళి స్వామి,మహంకాళి సాది,మహంకాళి అంజయ్య, తదితరులకి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఉష మాట్లాడుతూ కాచాపూర్ గ్రామం నుండి నేడు బహుజన్ సమాజ్ పార్టీలో పార్టీలో చేరిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ,కాచాపూర్ గ్రామంలో పూటకు తిండి లేక,ఉండడానికి ఇండ్లులేని ఎన్నో కుటుంబాలు ఉన్నాయన్నారు. గ్రామ పరిధిలో ఉన్న సోలార్ ఇండస్ట్రీలో కనీసం స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా ఈ బిఆర్ఎస్ పాలన నడుస్తుందని అన్నారు. బహుజనులు అధికార పీఠం వైపు ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో బిఎస్పి జిల్లా ఉపా ధ్యక్షులు తోట వెంకటేష్‌పటేల్,¬ ఎద్దపల్లి నియోజకవర్గ కోశాధికారి ఎండి రియాజ్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ ఆముదల అరుణ,నియోజకవర్గ కో కన్వీనర్ దేశబోయిన అఖిల,జూలపల్లి మండల అధ్యక్షులు సిపెల్లి కొము రయ్య,మండల ఉపాధ్యక్షులు కత్తెర్ల లక్ష్మణ్, మండల కోశాధికారి చిన్న మల్లేశం, మహేందర్, అనుష, శిరీష,నవ్య, స్వాతి,బిఎస్పి టిం,సీనియర్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




## గురుకుల విద్యార్థులకు వైద్య పరీక్షలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమశాఖ గురుకుల బాలికల కళాశాలలో విద్యార్థులకు శనివారం వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్నిగురుకుల విద్యాలయాలలో ప్రతినెలలో 2వ శనివారం వైద్య శిభిరాన్ని వైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు చొప్పదండి ప్రభుత్వ వైద్యులు డా. ఆశ్విత విద్యార్థులను వారి తల్లిదండ్రులను పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్.స్వాతి, సి.హెచ్.ఒ. ప్రసాద్, సూపర్‌వైజర్ శోభరాణి, ఎఎన్ఎం వెంకటేశ్వరి, సూపర్‌వైజర్ రాకేష్, ఆశా వర్కర్లు పద్మ, వసంత, స్వరూప, బాగ్య, తదితరులు పాల్గొన్నారు.

## దేవతామూర్తుల విగ్రహాలకు అభిషేకం

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో శ్రీ హనుమాన్ దేవస్థానంలో శనివారం దేవతామూర్తుల విగ్రహాలకు వేద పండితుల మంత్రచరణల మధ్య అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పండితుడు సుజిత్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో సంతోషంగా ఉండాలని శ్రావణమాసం పురస్కరించుకొని అభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ గుర్రం మల్లారెడ్డి,కొమిరెడ్డి వెంకటరెడ్డి,చిగురుల జగన్,ఎల్లయ్య,గంగయ్య, డిలేశ్వర్‌రెడ్డి,జైపాల్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు మహిళలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికి డబుల్ బెడ్‌రూమ్‌లు

**- జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు**

చొప్పదండి ప్రభాతవార్త:



అర్హులైన వారందరికి త్వరలోనే డబుల్ బెడ్‌రూమ్‌లు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చేతులమీదుగా అందజేస్తారని త్వరలోనే వాటికి ఇంటినెంబర్లను కేటాయిస్తామని జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని 6వ వార్డులో పలు సమస్యలు నెలకొన్నాయని వార్డు వాసులు తెలుపడంతో ఆయన ఆరవ వార్డులో తిరుగుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్‌ల ప్రాంతంలోగుర్తు తెలియని వ్యక్తుల సంచారం ఉంటుందని తెలపడంతో ఎస్సైతో మాట్లాడి గస్తీ ఏర్పాటు చేయాలని కోరారు.కెసిఆర్ కాలనీలో 80 లక్షల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చెపట్టడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే చేతులమీదుగా అర్హులైనవారందరికి ఇంటినెంబర్లను కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనుకయ్య, మల్లేశం, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి సాంబరి శ్రీకాంత్ ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిదిలోని కాట్నపల్లి అనుబంద గ్రామము మల్లన్నపల్లి గ్రామానికి చెందిన భక్తు వజ్రమ్మ నారాయణల కూతురువివాహానికి చొప్పదండి పట్టణానికి చెందిన ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ సాంబరి శ్రీకాంత్ ఆర్థిక చేయూతను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కూతురి వివాహానికి వారు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెల్సుకుని ఆయన తనవంతు సహాయంగా 5116 రూపాయల నగదును అందజేయగా రామడుగు మహేష్ 1000 రూపాయల నగదును అందజేసి ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు. మరికొందరు దాతలు ముందుకు వచ్చి వివాహానికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వై నియోజకవర్గ ఉపాధ్యాక్షులు భక్తు విజయ్‌కుమార్, సాంబారి రాము, కట్ల వెంకటస్వామి, భక్తు కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సేంద్రియ ఎరువులను వాడాలి

**- జాతీయ అవార్డు గ్రహీత ఎం. మల్లికార్జున్ రెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త:




రైతులు రసాయనిక ఎరువులను వాడకుండా సేంద్రియ ఎరువులను వాడి నాణ్యమైన పోషక విలవలు కలిగిన పంటలను పండించవచ్చని జాతీయ ఉత్తమ ఆవార్డు గ్రహీత సేంద్రియ రైతు ఎం. మల్లికార్జున్ రెడ్డి, ఎఇఒ యాదగిరి శ్రీనివాస్‌లు రైతులకు సూచించారు. ఈ మేరకు మండల పరిధిలోని పెద్మకుర్మపల్లి గ్రామానికి చెందిన సేంద్రియ రైతు మల్లికార్జున్ వ్యవసాయ క్షేత్రంలో పలువురు రైతులకు అవగాహన నిర్వహించగా వారు పాల్గొని మాట్లాడారు. నాటికాలంలో ఎవరు విత్తనాలు వారే నాటుకునేవారని నేడు యంత్రాలపై నాటుకుంటూ రసాయన ఎరువులను వాడుతున్నారని అన్నారు. రసాయనిక ఎరువులు వాడడం వల్ల పంటలో పోషక విలువలు ఉండవని సేంద్రియ ఎరువులతోనే ఉంటాయని అన్నారు. నాబార్డు సహాకారంతో రైతు నేస్తం ఫౌండేషన్ ఆద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేంద్రియ రైతు మల్లికార్జున్ రెడ్డి, ఇడిఎం శ్రీరామ శ్రీనివాస్ రెడ్డి, జాతీయ ఆవార్డు గ్రహీత లక్ష్మి, రైతు నేస్తం ఫౌండేషన్ ప్రసాద్ పాల్గొన్నారు.

## వీణాధరిలో ఘనంగా తెలుగు బాషా దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో కాళోజి జయంతి సందర్భంగా తెలుగుబాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. ఆయన మాట్లాడుతూ తెల్లని కాగితంపై నల్లని పెన్నుతో అక్షరసేద్యం చేస్తూ తెలుగుమేడపై నివసిస్తూ అన్ని బాషాల గాలుల్లో కొట్టుకపోవద్దంటూ తెలంగాణ బాషా గొప్పదానిని తెలియజేసిన మహనీయుడు కాళోజి అని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు ఉపన్యాస వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశం, ఆంజనేయులు, చంద్రశేఖర్, మహేందర్, మధుసుదన్, శైలజ, సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి అసెంబ్లికి బిజేపి నుంచి బత్తుల లక్ష్మినారాయణ దరఖాస్తు

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి మండల పరిదిలోనిగుమ్లాపూర్ గ్రామానికి చెందిన ఎంపిటిసి బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ చొప్పదండి ఎస్‌సి అసెంబ్లి స్థానం నుండి బిజేపి టికెట్టు ఆశీస్తూ అదిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు హైద్రాబాద్‌లోని బిజేపి రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల లక్ష్మినారాయణ మాట్లాడుతూ స్థానికంగా ఉండి నియోజకవర్గ వ్యాప్తంగా గుర్తింపు ఉన్న తనను ఆదిష్టానం గుర్తించి బిజేపి టికెట్టు కేటాయించాలని కోరారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన వ్యక్తిగా చొప్పదండి ప్రజలకు తను సుపరిచితుడనని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో చొప్పదండి బరిలో అదిష్టానం అదేశించి టికెట్టు ఇస్తే పోటీలో ఉండి గెలుస్తాననే దీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల సురేష్, కొలపూరి కార్తిక్, ముద్దం చందు, ఎముండ్ల రవి, కోట శ్రీనివాస్, కోలపురి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల ఆకలి కేక మహాధర్నా విజయవంతం చేయండి

**- తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్‌టియు పిలుపు**



*తంగళపల్లి, ప్రభాతవార్త :*

సెప్టెంబర్ 15న ఛలో హైదరాబాద్ బీడీ కార్మికుల ఆకలి కేక మహాధర్నాను జయప్రదం చేయాలని బీడీ ప్యాకర్స్ తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం బిఎల్‌టియు జిల్లా కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు సిద్ది రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తంగళపల్లి బీడీ సెంటర్‌లో కార్మికులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీ కార్మికులకు, ప్యాకర్లకు, బట్టి, చటన్, టేకేదార్, మునీమ్‌లకు 2016 రూపాయల జీవన భృతి ఇస్తామని వాగ్దానం చేసి ఇప్పటివరకు ఇచ్చిన వాగ్దానం అమలు చేయలేదని మండిపడ్డారు. 2010 సంవత్సరంలో బీడీ కార్మిక సంఘం సమ్మె పోరాటం ద్వారా ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 41 జీవో ఇచ్చి ఈ 41జీవో అమలు చేయకుండా 81 జీవోను తెచ్చి బీడీ కార్మికులకు తీరని అన్యాయం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 41 జీవో ప్రకారం బీడీ కార్మికులకు వేతనాలు ఇస్తామని చెప్పినా ప్రభుత్వం ఇవ్వకుండా చేతులెత్తేసిందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీడీ పరిశ్రమపై ఆంక్షలు, కోప్టా చట్టం, జీఎస్టీ పెట్టడం ద్వారా బీడీ పరిశ్రమలో కార్మికులకు ఉపాధి లేక నెలలో 10 రోజులు కూడా పని దొరకడం లేదని వాపోయారు. తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం: బిఎల్‌టియు వివిధ రూపాల్లో ఆందోళన చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. బిఎల్‌టియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలను మినహాయించి అన్ని ప్రతిపక్ష వామపక్ష రాజకీయ పార్టీల మద్దతు తీసుకొని పోరాటం తీవ్రం చేయడం కోసం సెప్టెంబర్ 15న ఛలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద బీడీ కార్మికుల ఆకలికేక మహాధర్నా కార్యక్రమం తలపెట్టామని తెలిపారు. ఈ మహాధర్నాకు వేలాది మంది కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ బహుజన బీడీ కార్మిక సంఘం బిఎల్ఓటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు, ప్రసాద్, వేణు, కొమురయ్య, మురళి, జనార్దన్, అనిల్, అశోక్, ప్రభు, రాములు, రజిత, లత, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## జోనల్ స్థాయి సైన్స్ ఫేర్‌లో సత్తా చాటిన శిశుమందిర్ విద్యార్థులు

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*




సిద్దిపేట శిశుమందిర్ కేంద్రంగా జరిగిన సరస్వతీ విద్యాపీఠం శిశు మందిర్ పాఠశాలలో కరీంనగర్ జోనల్ స్థాయి సైన్స్ ఫెయిర్‌లో వేములవాడ శ్రీసరస్వతి శిశుమందిర్ విద్యార్థులు సత్తా చాటి అత్యధిక బహుమతులు సొంతం చేసుకున్నారు. ప్రైమరీ క్లాస్‌లో చిన్నారులు వేదశ్రీ, వర్షశ్రీ, వరుణ్‌లు, హైస్కూల్ స్థాయిలో మహాలక్ష్మి, ఆరాధన, హర్షిత, కీర్తన, శ్రీజ, చందనశ్రీ, భార్గవి, అజిత్ కుమార్, అభినయ్, హరివంశ్ తదితర విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి బహుమతులు సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తిలో జరిగే రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్‌లో విద్యార్థులు పాల్గొంటారని ప్రధానాచార్యులు చిలుక గట్టు తెలిపారు.

# వ్యక్తిపై కేసు నమోదు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



మోటార్ సైకిల్ నంబర్ కనబడకుండా నెంబర్ ప్లేట్‌పై స్టిక్కర్ అతికించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సిఐ ఉపేందర్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం తంగళపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన కంకణాల వేణు గత కొన్ని రోజులుగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన సమయాల్లో పోలీసు ఛలాన్లు నుండి మరియు ఎవరికైనా యాక్సిడెంట్ చేస్తే సులువుగా తప్పించుకోవడానికి తన మోటార్ సైకిల్ వెనుక నెంబర్ ప్లేటుపైన వాహన రిజిస్ట్రేషన్ నెంబర్ కనిపించకుండా స్టిక్కర్ అంతికించి మోటార్ సైకిల్‌పై తిరుగుతుండగా సిరిసిల్ల గాంధీచౌక్ సమీపంలో అతడిని పట్టుకొని మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొనేఇ అతడిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఎవరైనా తమ వాహన నెంబర్ ప్లేట్‌పై స్టిక్కర్స్ అతికించడం గానీ నెంబర్ ప్లేట్లను వంచడం గానీ లేదా మరే విధంగా గానీ రిజిస్ట్రేషన్ నెంబర్‌లు కనిపించకుండా చేసినట్లయితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## వేములవాడలో అగ్ని ప్రమాదం

*వేములవాడ, ప్రభాతవార్త.*



వేములవాడ పట్టణంలోని జాతర గ్రౌండ్ ఏరియాలో శనివారం అగ్ని ప్రమాదం జరిగింది. రాజన్న ఆలయానికి సంబంధించిన దుకాణ సముదాయంలో కొబ్బరి చిప్పలకు మంటలు అంటుకొని దట్టమైన పొగలు వ్యాపించాయి. దుకాణ నిర్వాహకులు, స్థానికులు మంటలను ఆర్పివేశారు. రాజన్న ఆలయంలోని కొబ్బరి ముక్కల టెండర్ నిర్వాహకులు అద్దెకు తీసుకున్న దుకాణంలో మంటలు చెలరేగాయి. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ఎన్నికలకు పోలీసులు సన్నద్ధం కావాలి

**- వేములవాడ నియోజక వర్గ సిఐలతో డీఎస్పీ సమావేశం**

*వేములవాడ, ప్రభాతవార్త.*



అసెంబ్లీ ఎన్నికలపై పోలీసు శాఖ దృష్టి సారించింది. వచ్చే శాసన సభ ఎన్నికలను సజావుగానిర్వహించేందుకు పోలీసులు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని డీఎస్పీ నాగేంద్ర చారి శనివారం నియోజక వర్గ సిఐలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. అక్రమంగా మద్యం, డబ్బు, బోగస్ ఓటర్లు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణ, ఎన్నికల బందోబస్తు పోలీసులకు సవాలుగా మారకుండా ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అసత్యాలు, ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడేలా, అభ్యర్థులను మానసికంగా బాధ పెట్టే సోషల్ మీడియాలో పోస్టింగ్‌లను అరికట్టి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. పరస్పర సమాచార వ్యవస్థను పంచుకొని ఎన్నికలు సాఫీగా జరిగేలా చూసుకోవాలని అన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికం

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*



టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయకుడు అరెస్ట్ అప్రజాస్వామికమని వేములవాడ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పులి రాంబాబు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వేములవాడలో శనివారం ఆయన మాట్లాడుతూ నలభై సంవత్సరాలుగా తెలుగు ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసిన వ్యక్తిపై తప్పుడు కేసులు బనాయించి రాక్షసానందం పొందుతున్న సైకో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని, ప్రజలు నీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. తెలుగు దేశం పార్టీకి వస్తున్న ఆదరణ, ప్రజా ధరణ చూసి తట్టుకోలేక కుట్రపూరితంగా అధికారబలంతో చంద్ర బాబును అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గతంలో ఎన్నో ఆరోపణలు చేసిని వైసిపి ప్రభుత్వం దేన్నీ నిరూపించుకోలేకపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు ముంజ ఉమేందర్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు ముప్పిడి శ్రీధర్, కరీంనగర్ పార్లమెంట్ నాయకులు గిన్న రవి, వలి మహమ్మద్, రాజేశం, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ బిజెపి టికెట్ కేటాయించాలని ప్రతాప రామకృష్ణ దరఖాస్తు

*వేములవాడ, ప్రభాతవార్త.*



వేములవాడ బిజెపి టికెట్ కోసం బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ శనివారం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం, సిద్ధాంతాల కోసం పని చేస్తున్న తనకు వేములవాడ శాసన సభ టికెట్ కేటాయించాలని కోరినట్లు తెలిపారు. పార్టీ తరుపున ఎవరికీ టికెట్ కేటాయించిన గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపు బాలరాజు, రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు బందల మల్లేష్ యాదవ్, నియోజక వర్గ ఇన్‌చార్జి మార్త సత్తయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎంపీపీ పడగల మానస

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు బండి జగన్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎంపిపీ పడగల మానస చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల నాయకత్వంలో సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కృషిచేస్తున్నారని అన్నారు. అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పడగల మానస రాజు, సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, మండల అధ్యక్షుడు రాజన్న, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, ఏఎంసి డైరెక్టర్ సద్ద శోభ, మహిళా నాయకురాలు సంధ్యారాణి, జాగృతి అధ్యక్షుడు రామగౌడ్, హమీద్, వార్డు మెంబర్లు క్యారమ్ జగత్, లక్ష్మారెడ్డి, పర్శరాములు, నేరెళ్ల అనిల్‌గౌడ్, అసాని శ్రీకాంత్‌రెడ్డి, కదారి నవీన్‌రెడ్డి, అంకారపు మహేష్, నూలుగొండ శ్రీనివాస్, రమణ, పసుల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె పట్ల అధికారు బెదిరింపులు ఆపాలి

మంథని - ప్రభాతవార్త

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలపై ఈనెల 11నుండి చేపట్టనున్న సమ్మెను విచ్చిన్నం చేయటానికి అధికారులు బెదిరింపులకు గురిచేస్తున్నారని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అదేవిధంగా రాష్ట్ర మంత్రి ఇచ్చి హామిలను అమలు చేసేవరకు సమ్మెను విరమించేది లేదని అంగన్‌వాడీ ఉద్యోగులు తేల్చిచెప్పారు. శనివారం పట్టణంలోని అంగన్‌వాడీ కార్యాలయం వద్ద ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ ఉద్యోగులను అధికారుల బెదిరింపులకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదికారులు అంగన్‌వాడీ ఉద్యోగులను పిలిపించి సమ్మెచేస్తే ఉదో ్యగాలు పోతాయని బెదిరిస్తున్నారని సెంటర్ తాళాలు కార్యాలయంలో ఇవ్వాలని ఉద్యోగుల చేత లేఖలురాయించు కుంటున్నారని వారు పేర్కొన్నారు. కేంద్రం తాళాలు ఇవ్వకుంటే క్రిమినల్ కేసులు పెడుతామని బెదిరిస్తున్నారని దీనిని తాము ఖండిస్తున్నామని వారు తెలిపారు.ఉద్యోగుల నుండి బలవంతంగా



సంతకాలు చేయిస్తుంటే యూనియన్ అడ్డుకోవటం జరిగిందన్నారు. ఈ ధర్నా కార్యాక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల ్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వనజారాణి, కృష్ణకుమారి,సిఐటియు నాయకుడు బూడిద గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ వర్ధంతి సభను విజయవంతం చేయండి

మంథని - ప్రభాతవార్త

దొరల భూస్వామ్య వ్యవస్థపైన ఎదురుతిరిగి పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ 38 వర్ధంతి సందర్బంగా ఆదివారం మంథనిలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని నిర్వాహణ కమిటి కమీటీ కన్వీన్ పోతరాజు సమ్మయ ్య, కోకన్వీనర్లు అంకరి కుమార్, తగరం శంకర్‌లాల్, ఏగోలపు శంకర్‌గౌడ్ శనివారం వేరువేరు ప్రకటనలో తెలిపారు. స్థానిక ఐలమ్మచౌక్‌వద్ద నిర్వహించే ఈ వర్ధంతి సభకు ముఖ్యఅథితులుగా జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పుట్ట శైలజ, ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం హాజరువుతున్నారని వారు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కల సాకారం కావటానికి పోరాట స్పూర్తిగా నిలిచిన ఐలమ్మ వర్ధంతి సభకు నియోజకవర్గంలోని ఐలమ ్మ అభిమానులు, తెలంగాణ ఉద ్యమకారులు బడుగు బలహీనవర్గా శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.



# యువతకు పెద్దపీట వేస్తోన్న తెలంగాణ ప్రభుత్వం

## - బిఆర్‌ఎస్‌లో యువకుల చేరికలు

ముత్తారం, ప్రభాతవార్త.

రాష్ట్ర యువతరానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన నూతన యువ ఓటర్లు 20 మంది బిఆర్‌ఎస్‌లో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పెద్దపల్లిలోని జడ్పి కార్యాలయం ఆవరణలో వారికి పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ బిఆర్‌ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అల్లం ప్రశాంత్, పెయ్యల శ్రీనాథ్, ఓడ్నాల శ్రీకాంత్, మండల రమేష్, మండల అజయ్, పాంచాల అరవింద్, చంద రూపేష్, కేతిరి విజయ్‌కుమార్, మండల చందు, దామ రమేష్, దామ నరేష్, రాకేష్ గౌడ్, గసిగంటి అభిరామ్, ఎల్లంకి మాధవ్, పొన్నం రాజు, ద్యాగటి వినోద్, కొలిపాక రవితేజ, దొంగల మనోజ్ ఉన్నారు. ఈ సందర్బంగా జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్ రూపకర్తలుగా భావించిన సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లు వారికోసం అనేక కార్యక్రమాలను చేపడుతున్నారని, యువకులు రాజకీయంగా రాణించాలని, అప్పుడే దేశ భవిష్యత్ మారుతుందని అన్నారు. మంథనిలో ఈ సారి గులాబీ జెండాను రెప ాంపలాడించాలని, ఇందుకు సైనికుల్లా కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



కార్యక్రమంలో ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, పిఎసిఎస్ ఛైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, సింగల్ విండో వైస్ ఛైర్మన్ రమణా రెడ్డి, మాజీ సర్పంచ్ చెలుకల అశోక్ యాదవ్, అడవీ శ్రీరాంపూర్ ఉప సర్పంచ్ మద్దెల దివాకర్, బిఆర్‌ఎస్‌గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మతి రమేష్, వార్డు సభ్యులు పెయ్యల రవి, సోమిడి శ్రీనివాస్, నాయకులు దుబాసి శ్రీనివాస్, నాంసాని సమ్మయ్య, గట్టు రమేష్, వొడ్నాల రవి, దామ రాజు, సట్ల సదయ్య, దామ మల్లేష్, సాద కుమార్, కలవేన సంతోష్ తదితరులున్నారు.

# భక్తులతో కిటకిటలాడిన హనుమాన్ ఆలయాలు

చందుర్తి, ప్రభాతవార్త.

శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలో గట్టు పెరమండ్ల హనుమాన్ ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణ మాసంలో చివరి శనివారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తుల విశ్రాంతి కోసం రేకుల షెడ్డు నిర్మాణానికి ఇదే గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ కొంతం మల్లేశం, మటకం తిరుపతిలు విరాళాలు అందజేయగా, షెడ్ నిర్మాణానికి సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి సత్యం గౌడ్, బత్తుల కమలాకర్, లింగాల మల్లయ్య, భాస్కర్, పిట్టల బాబు, మోతే బాబు, తోట శ్రీనివాస్, నాగరాజు, నర్సయ్యతోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అలాగే చందుర్తి మండల కేంద్రంలో కూడా హనుమాన్ ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు.



# చల్మెడ లక్ష్మినర్సింహ రావుకు గిరిజనుల మద్ధతు

చందుర్తి, ప్రభాతవార్త.



వేములవాడ నియోజక వర్గ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సి ంహ రావుకు చందుర్తి మండలం దేవుని తండా గ్రామ గిరిజనులు శనివారం మద్ధతు పలికారు. చందుర్తి మండల బిఆర్‌ఎస్ యూత్ అధ్యక్షులు భూక్య గబ్బర్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో పలువురు లక్ష్మినర్సి ంహ రావుకు మద్ధతు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్‌ఎస్ పార్టీలోకి చేరారు. భూక్య గోపాల్ నాయక్, బదావత్ రెడ్డి, బూక్య రాములు, బానోవత్ రాములు, నునవత్ భిక్య, లకవత్ బాలు తదితరులు పార్టీలో చేరగా, చల్మెడ లక్ష్మినర్సి ంహ రావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కెడిసిసిబి డైరెక్టర్ జలగం కిషన్ రావు, యూత్ అధ్యక్షులు భూక్య మోహన్, పూల్ సింగ్, భూక్య సూర్య కిరణ్, లక్ష్మణ్, అజ్మీర శంకర్, నునావత్ తిరుపతి, అజీ ్మరా రెడ్డి, బనోవత్ తేజ, వాంకుడోత్ కాలియా, భూక్య గణేష్‌తోపాటు 100 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంథని వార్త

# జనసేన పార్టీలో చేరిన బిట్టుపల్లి యవత

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం బిట్టుపల్లి గ్రామ యువకులు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ సిద్దాంతాలు నచ్చి పార్టీలో చేరారు. వీరిని జనసేన పార్టీ నియోజకవర్గం ఇంఛార్జ్ మాయ రమేష్ పార్టీ కండువా కపి ్ప పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అందరం కలసికట్టుగా శ్రమించి రాబోయే తరాలకు ధర్మపాలన అందిద్దామన్నారు. మండలంలోని సమస్యల సాదన కోసం అందరం కలసి కృషిచేద్దామని అన్నారు. జనసేన పార్టీలోని ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతగా ఉంటూ క్రమశిక్షణతో పార్టీబలోపేతానికి కృషిచేయాలన్నారు. ఈ సందర్బంగా జనసేన పార్టీలో గ్రామానికి చెందిన కాసు రంజిత్,అనిల్, శ్రీధర్, అభిషేక్, సంతోష్, జశ్వంత్,, రవిందర్, అనిల్, సాయి, అవినాష్, శ్రీకాంత్, శ్రీరామ్, మునీశ్వర్‌తో పాటు ప్రత్యేక అథితిగా ఉదయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

# కాళోజి తెలంగాణ సహజ కవి

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ బాషామృత సహజ కవిగా చరిత్రలో నిలచిన మహానీయుడు కాళోజి అని మంథని విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి అన్నారు. శనివారం కాళోజీ జయంతి వేడుకలను విద్యార్థి యువత కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రముఖ రచయిత కవి అల్లం వీరయ్యను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాళోజి రచనలు ఎంతోమందిని కదిలించాయని వారు అన్నారు. త్వరలో మంథనిలో తెలంగాణ ఉద ్యమంలో మంథని నియోజకవర్గం పాత్ర ఆందోళన కారుల ప్రక్రియగా బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు జో ్యతిరెడ్డి, డిగంబర్, పోరెడ్డి వెంకటరెడ్డి, లోకే రాజపవన్, తాటి బుచ్చయ్యగౌడ్, మండల చిన్న బాపు, సూర్యప్రకాశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు పట్ల ఖండన

మంథని - ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టును మంథని నియోజకవర్గం టిడిపి ఇంఛార్జీ మాదాడి శ్రీనివాస్‌రెడ్డి, పెద్దపల్లి పార్లమెంటరి పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మెండె రాజయ్య తీవ్రంగా ఖండిచారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి అక్రమాలను ఎండగడుతున్న చంద్రబాబునాయుడుపైన కక్ష గట్టి అక్రమ అరెస్టు చేశారని వారు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని వారు అన్నారు.

## ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా జరిపారు.సందర్భంగా కాళోజీ చిత్రపటానికి ఎంపిపి నూనేటి సంపత్,అధికారులు,ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి సంపత్ మాట్లాడుతూ కవులను కళాకారులను గుర్తించిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడానికి తొలి,మలి దశ ఉద్యమంలో అనేక రకాలుగా తన రచనలతో ప్రజలను చైతన్య పరుస్తు ఉద్యమాన్ని మరింత ఉద్భతం చేసిన గొప్ప నాయకుడు మన కాళోజీ నారాయణరావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జాహెద్ పాషా,సింగిల్ విండో చైర్మన్ చదువు



రామచంద్రంరెడ్డి,రైతు బంధు మండల కోఆర్డినేటర్ దేవయ్య,వైస్ ఎంపిపి జూకంటి శిరీష,సర్పంచ్ ఒడెల రవి,నాయకులు నరేందర్,వెన్నెల సదానందం,శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

## ముస్లింలు వంద శాతం ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గంలో ముస్లింలు వంద శాతం ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మత పెద్ద ఇర్ఫాన్ మౌలానా పిలుపునిచ్చారు. గోదావరిఖని ఐబీ కాలనీలోని కౌసర్ మజీద్‌లో ముస్లిం సోదరులకు ఓటు ప్రాముఖ్యతపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు ఓటు హక్కును వినియోగించుకోవడం నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతీ ఒక్క ముస్లిం తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. నియోజక వర్గంలో 38వేల వరకు ముస్లిం ఓట్లు ఉన్నాయని, ఈసారి వంద శాతం ఓట్లు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. అంతేగాకుండా 18



సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్క ముస్లిం యువకుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

## దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు వ్రాత పరీక్షలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణిలో 2017 సంవత్సరంలో ఎక్స్టర్నల్ నోటిఫికేషన్ ద్వారా ప్రకటించబడిన మోటార్ మెకానిక్ ట్రెయినీ క్యాటగిరి 1 ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు ఈ నెల 17న మధ్యాహ్నం 2 నుంచి 3.30గంటల వరకు కొత్తగూడెంలోని సింగరేణి మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో వ్రాత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కె.బసవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్ల కోసం సింగరేణి వెబ్ సైట్‌ను సందర్శించాలని, అభ్యర్థుల తమ అప్లికేషన్ సీరియల్ నెంబర్, పుట్టిన తేదీ సహాయంతో డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావచ్చని, మొబైల్ నెంబర్లకు మెసేజ్ రూపంలో, పత్రికా ప్రకటన రూపంలో తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికీ హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోని అభ్యర్థులు వెంటనే తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకొని ప్రింటు తీసుకోవాలని తెలిపారు. హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే సందర్భంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అభ్యర్థులు హెల్ప్ డెస్క్ నెంబర్ 08744-24992కు ఆఫీసు వేళల్లో సంప్రదించాలని తెలిపారు.

## కోరుకంటి చందర్‌కు రామగుండం ఎమ్మెల్యేగా మరోమారు అవకాశం ఇవ్వండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రస్తుత ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు రామగుండం ఎమ్మెల్యేగా మరోమారు అవకాశం ఇవ్వాలని 27వ డివిజన్ కార్పొరేటర్ కలువల శిరీష సంజీవ్ డివిజన్ ప్రజలను కోరారు. ఈ మేరకు శనివారం 27వ డివిజన్‌లో ఆమె గడప గడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అంతేగాకుండా రామగుండం నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా కోరుకంటి చందర్ చేసిన అభివృద్ధిని తెలియజేశారు. రామగుండం మరింత అభివృద్ధి సాధించాలంటే అది ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తోనే సాధ్యమని, పార్టీ అధిష్టానం కూడా దీన్ని గుర్తించి కోరుకంటి చందర్‌కే మళ్లీ టికెట్‌ను కేటాయించిందని, ప్రజలు కూడా మరో అవకాశం కల్పించి, గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అచ్చ వేణు, నాయకులు కోటేశ్వర



రావు, రాజనర్సు, నర్సయ్య, లచ్చయ్య, కొమురయ్య, మారం మహేష్ రెడ్డి, శ్రీరాముల సత్యనారాయణ, బొంతల మహేందర్, హనుమంతు, వంగల బలరాం రెడ్డి, తాండ్ర నరేష్, మెంతుల ప్రదీప్, జంగంపల్లి అశోక్, బద్రి తదితరులున్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రెండు నెలల క్రితం పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను వెతికి బాధితునికి అప్పగించినట్లు ఎస్సై మహేష్ శనివారం తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మహ్మద్ ఇస్మాయిల్ పని నిమిత్తం జూన్ 20న గంభీ రావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యంలో తన ఐఫోన్ కంపెనీకి చెందిన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు సీఇఐఆర్ అప్లికేషన్ ద్వారా ఫోన్‌ను కనుగొని బాధితునికి అప్పగించినట్లు ఎస్సై పేర్కొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.

అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామానికి చెందిన అలువోజు లింగమూర్తి అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా, కాంగ్రెస్ పార్టీ నాయకుడు, నియోజక వర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గాదె సుధాకర్ వారి దీన స్థితిని గ్రామ ప్రజలకు తెలియజేశారు.



దీంతో గ్రామస్తులు స్పందించి ఆర్థిక సహాయం చేయగా, సుమారు 50వేల రూపాయలు పోగు అయ్యింది. దీంతో లింగమూర్తి కూతుళ్ల అలవోజు శాలిని, అలవోజు నందిని ఇద్దరు చిన్నారుల పేరు మీదు సుకన్య సంయోజన పథకం కింద పోస్టాఫీస్‌లో వారి ఖాతాల్లో జమా చేశారు.

# ధర్మపురి వార్త

## గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు ఐదు శాతం ఇండ్లు కేటాయించాలి

ముత్తారం, ప్రభాతవార్త.



గృహలక్ష్మి పథకంకు ముత్తారం మండలంలో దరఖాస్తు చేసుకున్న వికలాంగులకు 5శాతం ఇండ్లు కేటాయించాలని వికలాంగుల నెట్ వర్క్ మండల అధ్యక్షుడు నిమ్మతి ఆశాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో ఎంఎస్ నెంబర్ 17 ప్రకారం దరఖాస్తు చేసుకున్న వికలాంగులకు గృహలక్ష్మి పథకంలో 5శాతం ఇండ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మండల అధికారులు వికలాంగుల పట్ల చిన్న చూపు చూడకుండా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు వికలాంగుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే వికలాంగుల నెట్ వర్క్ భవిష్యత్ కార్యవరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. సమావేశంలో వికలాంగుల నెట్‌వర్క్ సభ్యులు గూట్ల రవి, తోట రవి, రజిత, ఒడెలు, ఎ.రవీందర్, మండలానికి చెందిన వికలాంగులు పాల్గొన్నారు.

## కాళోజీ జయంతిని మరిచిన నాయకులు,అధికారులు

ఎలిగేడు,ప్రభాతవార్త :

నాలుగున్నర కోట్ల తెలంగాణ కళా సాకారం కోసం తన రచనలు ఉద్యమాలతో తెలంగాణ సమాజాన్ని చైతన్యవంతం చేసిన కాళోజీ నారాయణరావు జయంతిని మండలంలోని ప్రజాప్రతినిధులు అధికారులు జరపకపోవడంపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఆంధ్ర పాలకుల దగ్గర తాకట్టు పెట్టొద్దని తన ఉపన్యాసాలతో తెలంగాణ సమాజాన్ని చైతన్యవంతం చేసిన తెలంగాణ మలిదశ యోధుడు



నారాయణరావు జయంతిని జరపక అసందర్భంగా పాలాభిషేకాలు పార్టీల ప్రెస్మీట్లకు కొంటర్లు ఇచ్చేందుకు ఉన్న సమయం కాళోజీ జయంతిని నిర్వహించే సమయం ప్రజాప్రతినిధులకు అధికారులకు లేదా అని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్యే టికెట్‌కు దరఖాస్తు చేసిన జనార్ధన్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట ఎంపిటిసి బిజెపి సీనియర్ నాయకుడు గూడేపు జనార్ధన్‌రెడ్డి హైదరాబాద్‌లో ఉన్న బిజెపి కార్యాలయంలో పెద్దపల్లి ఎమ్మెల్యే టికెట్‌కు దరఖాస్తు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బిజెపి పార్టీలో ఉంటూ పార్టీకి మండల ప్రజలకు సేవ చేస్తున్నారని పేద ప్రజలకు వెన్న అంటూ ఉండి వారి బాగోగులను చూస్తున్నానని వారన్నారు. పార్టీ అధిష్టానం నా సేవలను గుర్తించి పెద్దపల్లి ఎమ్మెల్యే టికెట్ నాకే ఇస్తారన్న భాషాభావం వ్యక్తం చేశారు.

# పరిపాలన సౌలభ్యంతో ప్రజల చెంతకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**- పంచాయతీ రాజ్ పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయాన్ని జడ్పి చైర్మన్‌తో కలిసి ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కొప్పుల**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పరిపాలన సౌలభ్యం ద్వారా ప్రజల చెంతకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు చేరుతున్నాయని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శనివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన పంచాయతీ రాజ్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయాన్ని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజలకు మెరుగైన పరిపాలనను అనేక నూతన పాలసీలను రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేయడం జరిగిందని మంత్రి అన్నారు. పరిపాలన సౌలభ్యంలో భాగంగా సిఎం కెసిఆర్ నూతనంగా 23 నూతన జిల్లాలను ఏర్పాటు చేశారని, మొత్తం 33 జిల్లాలతో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు త్వరగా చేరుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన జిల్లాలతోపాటు అవసరమైన చోట కొత్త రెవెన్యూ డివిజన్లు, మున్సిపాలిటీలు, మండలాలు ఏర్పాటు చేశామని మంత్రి అన్నారు. పరిపాలన సౌలభ్యం ఫలాలు మన కళ్ల ముందు స్పష్టంగా కనిపిస్తున్నాయని, రాష్ట్రంలో ప్రతి గ్రామంలో, పట్టణాలలో జరిగిన అభివృద్ధే దీనికి నిదర్శనమని అన్నారు. పంచాయతీ రాజ్ శాఖలో నూతనంగా పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయాన్ని ప్రారంభించడం వల్ల పెద్దపల్లి జిల్లాలో ఇంజనీరింగ్ శాఖకు సంబంధించిన పనులు మరింత పర్యవేక్షణ చేసి త్వరితగతిన పూర్తయ్యే అవకాశం ఉందని, పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ ఇంజనీర్‌ను నియమించామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ గిరీష్ బాబు, డివిజనల్ అకౌంట్ అధికారి బ్రహ్మానంద రెడ్డి, డిప్యూటీ ఈఈలు శంకరయ్య, దేవేందర్, జనార్దన్, అసిస్టెంట్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

# బిఆర్ఎస్‌లో చేరనున్న ఐఎన్‌టియుసి నేత బాబర్ ?



**గోదావరిఖని, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎన్టీపీసీ గుర్తింపు సంఘం వేజ్‌బోర్డు సభ్యుడు, సీనియర్ ఐఎన్‌టియుసి నాయకుడు బాబర్ సలీం పాషా బిఆర్ఎస్‌లో చేరేందుకు రంగం సిద్ధమవుతుంది. శనివారం నాడు ఆయన హైదరాబాద్‌లోని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ బాబర్‌కు శాలువా కప్పి సత్కరించారు. ఈ సంఘటన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రధాన చర్చనీయాంశంగా మారింది. గత రెండు నెలల నుంచి బాబర్ సలీం పాషా బిఆర్ఎస్‌లో చేరుతున్నారనే వార్తకు ఆయన మంత్రిని కలవడం మరింత బలపరుస్తుంది. కాగా ఈ విషయమై బాబర్ సలీం పాషా మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ముస్లిం కబరస్థాన్ స్థలం విషయంలో మంత్రిని కలవడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్‌లో చేరే విషయంను కూడా స్వాగతిస్తున్నట్లే మరోమాట అన్నారు. మొత్తం మీద బాబర్ సలీం పాషా బిఆర్ఎస్‌లో చేరడం ఖరారు అయినట్లుగా పలు రాజకీయ పార్టీల నాయకులు భావిస్తున్నారు.

# అక్టోబర్ 8న జరిగే మారథాన్‌ను విజయవంతం చేయండి

**- పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి గంగుల**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొట్ట మొదటిసారిగా కరీంనగర్ జిల్లాలో 8 అక్టోబర్ 2023న మారథాన్ నిర్వహించడం జరుగుతుందని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో విడుదల చేస్తూ కరోనా మహమ్మారి అన్నిటికన్నా ముందు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని నేర్పిందని, ఇందుకు గాను ప్రతి పౌరుడు కూడా రోజులో కొంత సమయాన్ని శారీరక వ్యాయామానికి కేటాయించాల్సిన అవసరం ఉందని, ఆ అవగాహన కల్పించడం కోసమే కరీంనగర్ రన్నర్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ వారు జిల్లా అడ్మినిస్ట్రేషన్ సహకారంతో 8 అక్టోబర్ 2023న నిర్వహించబోతున్నారని తెలిపారు. ఈ ఈవెంట్‌లో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి అన్నారు. అనంతరం కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుల మహేష్ మాట్లాడుతూ.. 8 అక్టోబర్ 2023న 3 కిలోమీటర్లు, 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్లు, 21 కిలోమీటర్లు మారథాన్ ప్రతిష్టాత్మక కేబుల్ బ్రిడ్జి నుండి ప్రారంభం అవుతుందని, ఈ ఈవెంట్‌లో పాల్గొనే వారు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. మారథాన్‌లో పాల్గొనే వారికి టీ షర్ట్స్, మెడల్, డిజిటల్ సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. అంతే కాకుండా మారథాన్‌లో పాల్గొన్న వారి కోసం అల్పాహారం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ ఈవెంట్‌లోఓ పాల్గొనే వారు ఖచ్చితంగా రన్ చేయాల్సిన అవసరం లేదని, జాగింగ్ లేదా వాకింగ్ కూడా చేయవచ్చని, కాబట్టి ప్రజలందరు పాల్గొనాలని కోరారు. రన్నింగ్, జాగింగ్, వాకింగ్ చేసే దారిలో న్యూట్రీషన్ సహకారం కూడా ఉంటుందని తెలిపారు. 3 కిలోమీటర్లు, 5 కిలోమీటర్లు రిజిస్ట్రేషన్ కి రూ.300, 10 కిలోమీటర్లు, 21 కిలోమీటర్లకు రూ.500 రిజిస్ట్రేషన్ ఫీ ఉంటుందని, రిజిస్ట్రేషన్ లింక్ ద్వారా రిజిస్టర్ అవ్వాలని మహేష్ తెలిపారు. ఆరోగ్యం, ఫిట్నెస్ పట్ల ప్రజలలో అవగాహన కల్పించడం కోసమే కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ వారు ఈ మారథాన్ నిర్వహించడానికి ముఖ్య కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.గోపి, పోలీస్ కమీషనర్ సుబ్బారాయుడు, కరీంనగర్ పట్టణ మేయర్ సునీల్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహిపాల్, కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు గంప వెంకట్, కిరణ్‌కుమార్, పద్మావతి, హేమభట్, స్వప్న, విమల, రవీందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యాస, భాషను తన రచనలతో ఎలుగెత్తి చాటిన ప్రజా కవి కాలోజి నారాయణరావు

**- రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ భాషను, యాసలోని మాధుర్యాన్ని తన రచనలతో ఎలుగెత్తి చాటిన ప్రజా కవి కాలోజీ నారాయణరావు అని నేటి తరం వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం తెలంగాణ భాష దినోత్సవం ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, తెలుగు రచయిత, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు 109 జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ పట్టణంలోని రేకుర్తిలో కాళోజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వరాష్ట్ర ఉద్యమానికి తన రచనలతో స్ఫూర్తినందించిన సాంస్కృతిక సారథం కాళోజీ అని అభివర్ణించారు. తెలంగాణ భాషను, యాసలోని మాధుర్యాన్ని తన రచనల ద్వారా ఎలుగెత్తి చాటిన గొప్ప వ్యక్తి ప్రజా కవి కాళోజీ నారాయణరావు అన్నారు. పుట్టుక నీది, చావు నీది బతుకంతా దేశానిది అని నినాదించిన ప్రజా కవి కాళోజీ జీవితం అంతా తెలంగాణ భాష సాహితీ సేవ దిశగా సాగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రుద్రరాజు, కార్పొరేటర్లు, వల్ల హరిశంకర్, అల్ఫోర్స్ కళాశాల వ్యవస్థాపకుడు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి

# రాజీ మార్గమే రాజ మార్గం

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ**




**కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త:** పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి రాజీ మార్గమే ప్రధానమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా కోర్టులో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేసుల సత్వర పరిష్కారానికై జాతీయ మెగా లోక్ అదాలత్ ఏర్పాటు చేశామని తెలిపారు. క్రిమినల్, సివిల్, మోటార్ వెహికిల్ ఆక్సిడెంట్ కేసులు ఎక్కువ శాతం పరిష్కారమవుతాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. గత వారం రోజులుగా క్రిమినల్ కేసులకు సంబంధించి రాజీ చేసుకోదగ్గ కేసుల పరిష్కారానికై కృషి చేయడం జరిగిందని, డ్రంక్ అండ్ డ్రైవ్, ఈ పెట్టీ కేసులు, మోటార్ వెహికిల్ ఆక్సిడెంట్ కేసులకు సంబంధించిన క్షిదారులు, నిందితులను నోటీసులు పంపించామని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ బార్ అసోసియేషన్, బీమా సహకారం అందుతుందని అన్నారు. అనంతరం పలు కేసులను విచారించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఏపీపీ సి.రాజు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రఘునందన్‌రావు, డిఎల్ఎస్ఏ సెక్రటరీ వెంకటేష్, అడిషనల్ జడ్జీలు, సీనియర్ జడ్జీలు, న్యాయవాదులు, క్షిదారులు, నిందితులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి

**- గణేష్ మంటపాల వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ చతుర్థి, మిలాద్ ఉల్ నబీ పండుగ వేడుకలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. శనివారం వేములవాడ పట్టణంలోని బింగి మహేష్ ఫంక్షన్ హాల్‌లో పట్టణ పరిధి, వేములవాడ రూరల్ పరిధిలోని అన్ని గణేష్ మంటప నిర్వాహకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రానున్న పండుగల అందరూ శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. గణేష్ మండప నిర్వాహకులు ప్రతిమలు ఏర్పాటు చేసే ముందు అన్ని రకాల చర్యలు షెడ్ నిర్మాణం, నాణ్యత, కరెంటు సౌకర్యాలు, సీసీ కెమెరాలు, ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కాకుండా మంటపాలు రోడ్డు మీద ఏర్పాటు చేయకూడదని, నిమజ్జనంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సంవత్సరం ఏర్పాటు చేసే గణేష్ మంటప సమాచారాన్ని సంబంధిత పోలీసు అధికారులకు తప్పకుండా తెలియజేయాలని, ప్రతి మండపం వద్ద పాయింట్స్ బుక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పోలీసు అధికారులు, బ్లూకోల్ట్ అధికారులు తరచూ తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. మంటపాల్లో గానీ నిమజ్జనం రోజు గానీ డీజేలకు అనుమతి లేదని, ఎలాంటి అనుమతి లేకుండా డీజేలను ఏర్పాటు చేసుకున్నట్లయితే వారిని బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ నాగేంద్రచారి, సిఐలు కరుణాకర్, కృష్ణకుమార్, వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి, ఎస్ఐలు రమేష్, ప్రశాంత్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ రెమిడేషన్ ప్లాన్స్‌పై సమీక్ష

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో పర్యావరణ రెమిడేషన్ ప్లాన్స్‌కు సంబంధించి కార్పొరేటర్ ఎన్విరాన్‌మెంట్ జిఎం జెవిఎల్ గణపతి, ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్జీ 1 ఏరియాలోని ప్రభావిత ప్రాంతాలలో పర్యావరణ రెమిడేషన్ ప్లాన్స్‌కు సంబంధించి చేపట్టాల్సి సంక్షేమ కార్యక్రమాల గురించి చర్చించారు. ప్రభావిత గ్రామాలలో చేపట్టాల్సిన సిసి రోడ్లు, పాఠశాలల బిల్డింగ్‌ల మరమ్మత్తులు, ఆర్‌డబ్ల్యూహెచ్ ఫిట్స్, వర్షం నీటికి సంబంధించి హార్వెస్ట్ ఫిట్, టాయిలెట్ నిర్మాణ పనులు, సోలార్ వీధి దీపాలు, మొక్కల పెంపకం తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఏజంట్ బానోతు సైదులు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సర్వే అధికారి ప్రభాకర్, మేనేజర్ మల్లికార్జున్ యాదవ్, అడిషనల్ మేనేజర్ శ్రీనివాస్ తదితరులున్నారు.

